SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

అందరు కోరుకొనునది
అశోకా
సుగంధ వక్కపొడి

ఆంధ్రపత్రిక

302563

Regd. No H. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 53. సంచిక 89

కె. వీరోర్ గారి
ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

విజయవాడ, శుక్రవారం 8-7-1966 THE ANDHRA PATRIKA MORNING 6 పుటలు : 10 పైసలు

వియత్నాంసమస్య పైచర్చకు వెంటనే జెనీవా సభ ఏర్పాటుచేయాలి

బ్రిటన్, రష్యాలకు భారతప్రధాని విజ్ఞప్తి: విదేశీసేన వైదొలగాలని సూచన

'శాంతియుత పరిష్కారం మినా గత్యంతరంలేదు'

న్యూఢిల్లీ, జులై 7:

వియత్నాం సమస్యకు శాంతియుత పరిష్కారం మినహా మార్గాంతరం లేదని నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి స్పష్టం చేశారు. సత్వరమే జెనీవా మహాసభ రాజ్యాల సమావేశం జరగాలని ఆమె మహాసభ సహాధ్యక్షి రాజ్యాలయిన బ్రిటన్, సోవియెట్ రష్యాలను కోరారు.

ఉత్తర వియత్నాంపై బాంబులదాడిని వెంటనే నిలుపు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

బాంబుల దాడి నిలుపుదల తర్వాత జెనీవా ఒప్పందం ప్రకారం వియత్నాం అంతటా విద్రోహచర్యలు, ఉద్యమాలు, కార్య కలాపాలు, అంతం కావాలని ఆమె కోరారు.

వియత్నాం నుంచి అన్ని విదేశీ సైనిక దళాలను ఉపసంహరించటం అవసరమనీ, వియత్నాం ప్రజలు లావా ఒత్తిడులకు గురికాకుండా తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకొనటానికి వీలుగా "ఆశాంతి మయమైన ఆ దేశాన్ని" విదేశీ జోక్యం నుంచి వేరు చేయాలని ఆమె చెప్పారు.

"వ్యక్తి, వ్యక్తికి" అన్న శీర్షికతో ఆకాశవాణిలో ప్రసంగిస్తూ, ఉత్తర వియత్నాం స్వాతంత్ర్యానికీ, సమగ్రతకూ జెనీవా మహాసభ హామీ యివ్వటం వాంఛనీయం కాగలదనీ, వియత్నాం పొరుగు రాజ్యాలైన లావోస్, కాంబోడియాలకు కూడా జెనీవా ఒప్పందంలో పేర్కొన్న ప్రకారం యిలాంటి హామీ లభించాలనీ ఆమె అన్నారు.

యుద్ధం వల్ల సంభవించిన అపారమైన నష్టాలను పూడ్చేందుకు, లావోస్, కంబోడియా, వియత్నాంలలో జెనీవా రాజ్యాలు ఒక పునరావాస, అభివృద్ధి పథకాన్ని చేపట్టవచ్చునని, ప్రధాని సూచించారు. అలాంటి పరిష్కారం అందరికీ విజయమే కాగలదని, ముఖ్యంగా వీరులు, బహుకాలంగా బాధలు పడుతున్న వారు అయిన వియత్నాం ప్రజలకు అది విజయం కాగలదని ఆమె చెప్పారు.

ఒక ఉద్దేశంగా మాత్రమే తాము ఈ ప్రతిపాదనలు చేస్తున్నామని ప్రధాని అన్నారు. శాంతియుత పరిష్కారానికి భారత్ కృషిచేస్తే ఉన్నదికాని ప్రత్యేకంగా ఒక పరిష్కారానికి కాదనీ, విజయవంతం అయ్యే ఆశ ఉన్న ఏ ప్రత్యామ్నాయ ప్రతిపాదనైనా సమర్థించటానికి భారత్ సిద్ధంగా ఉన్నదని ఆమె చెప్పారు.

ఐతే, వియత్నాంలో యుద్ధం త్వరలో ముగిసిపోవాలని మాత్రం తాము ఖచ్చితంగా కోరుతున్నామని ఆమె అన్నారు.

శాంతి సాధన ప్రతిపాదనలు చేయటానికి ముందు వియత్నాం పరిస్థితిని సమీక్షిస్తూ, వియత్నాంలో యిప్పుడు తీవ్ర రక్తపాత పూరితమైన యుద్ధం ప్రజ్వలిస్తున్నదనీ, ఈ యుద్ధం అంతం కావాలనీ ఆమె అన్నారు. విద్రోహ చర్యలు అంతం అయ్యే విధానాన్ని గురించి తీవ్రంగా ఆలోచించటం అన్ని దేశాల వ్యక్తిగత, సమిష్టి బాధ్యత అని తాను విశ్వసిస్తున్నామని ఆమె ఉద్ఘాటించారు.

ప్రధాని యిలా అన్నారు: "ఇటీవలి సంఘటనలు, ప్రపంచమంతటినీ సంఘర్షణ జ్వాలలు చుట్టుముట్టే ప్రమాదాన్ని అధికం చేశాయి. వియత్నాం సమస్యకు సైనిక పరిష్కారం వీలులేదు. శాంతియుత పరిష్కారానికి ప్రత్యామ్నాయంలేదు. జెనీవా ఒప్పందం నిబంధనలకు లోబడి వివిధ పక్షాలను సమావేశానికి ఆయత్తంచెయ్యాలి"

జెనీవా మహాసభ సంభాషణలు దీర్ఘకాలం సాగి, ఆమోదయోగ్యమైన సూత్రాన్ని రూపొందించే ముందు, వారాల తరబడి బాధాకరమైన సంప్రతింపులు కొనసాగే అవకాశం లేకపోలేదని ప్రధాని అన్నారు. అందువల్ల ఈలోగా అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం నిలుపుదల ఏర్పాట్లను పరిరక్షించటం అవసరమవుతుందని, సంఘం అధ్యక్షదేశంగా, సభ్య రాజ్యంగా యిందువల్ల ఎట్టి మాతన బాధ్యతనైనా బడినా స్వీకరించటానికి భారత్ సిద్ధంగా ఉన్నదని ఆమె

మిగతా 3 వ పేజీలో

వియత్నాంలో శాంతి

ప్రధాని ఆశాభావం

న్యూఢిల్లీ, జులై 7: కఠోరతమైన వియత్నాంలో శాంతిని సాధించడం వల్ల ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేటి రాత్రి తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఆరబ్ రిపబ్లిక్, యుగోస్లావియా, సోవియెట్ యూనియన్‌లలో 9 రోజులపాటు పర్యటించే నిమిత్తం కయిరో వెళ్ళడానికిగాను శ్రీమతి గాంధి నేటి రాత్రి ప్రత్యేకవిమానంలో బొంబాయికి బయల్దేరి వెళ్ళారు.

బొంబాయికి ప్రయాణం కావడానికి ముందు విలేఖరులు అడిగిన పెక్కు ప్రశ్నలకు ప్రధాని సమాధానమిచ్చారు.

"నేటి రాత్రి జాతిని ఉద్దేశించి చేసిన రేడియో ప్రసంగంలో మీరు పేర్కొన్న ప్రతిపాదనలను ఇతర దేశాలవారు ఆమోదించగలరని ఆశిస్తున్నారా అని ప్రశ్నించగా తానెల్లప్పుడూ ఆశాభావంతోనే వున్నానని ప్రధాని జవాబిచ్చారు.

విదేశాంగశాఖలోని ఉన్నతాధికారులు నేడు బ్రిటన్, రష్యా (జెనీవా సభ సంయుక్తాధ్యక్షులు) ప్రతినిధులను, పోలెండ్, కెనడా

(మిగతా 3 వ పేజీలో



భారత్ ఆహార సమస్య పరిష్కారం: వందకోట్ల డాలర్లతో అమెరికా పథకం

వ్యవసాయమంత్రి ఆర్విల్ ఫ్రీమన్ వెల్లడి

టోక్యో, జులై 7:

భారత్ ఆహార సమస్య పరిష్కారంలో తోడ్పడడానికి వందకోట్ల డాలర్లతో ఒక కార్యక్రమాన్ని అమెరికా సిద్ధం చేసిందని అమెరికా వ్యవసాయ మంత్రి శ్రీ ఆర్విల్ ఫ్రీమన్ గత రాత్రి క్యోటోలో వెల్లడించారు.

గోధుమలు, శాకమానాలు, పాలపొడితో సహా ఆహారపదార్థాలు భారత్‌కు సమకూర్చేయడం ఈ కార్యక్రమంలో ప్రధానాంశం.

క్యోటోలో జపాన్—అమెరికా మంత్రివర్గ స్థాయి సమావేశం రెండురోజుల ముగిసిన అనంతరం శ్రీ ఫ్రీమన్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, ఈ వందకోట్ల డాలర్ల పథకం పూర్తిగా భారత్‌కు ఉద్దేశించినదేనని, పాకిస్తాన్‌కు మరొక పథకం రూపొందిస్తారని చెప్పారు.

శ్రీ ఫ్రీమన్ నేడు హాంగ్‌కాంగ్ వెడతారు. అక్కడనుంచి ఢిల్లీ వస్తారు.

ఆయన ఢిల్లీలో అమెరికా ఆహారపదార్థాల పంపిణీ, భారత్ వ్యవసాయ సమస్యలను గురించి అక్కడి ప్రభుత్వనాయకులతో చర్చిస్తారు. ఆయన పాకిస్తాన్, అఫ్ఘనిస్తాన్‌కూడా సందర్శిస్తారు

ఈ ఆకురాలు కాలంలో నిర్వహించ తలపెట్టిన ఆసియా వ్యవసాయాభివృద్ధి మహాసభకు అమెరికా సమర్థన పూర్తిగా కలదని, అయితే ఈ మహాసభకుకాని, ఆసియా వ్యవసాయాభివృద్ధి నిధికిగాని అమెరికా ఎంతవేతకు తోడ్పడేదీ తాను— స్పష్టంగా సూచించజాలనని ఆయన అన్నారు.

జపాన్ అంతర్జాతీయ వాణిజ్యమంత్రి శ్రీ టికెయామికి నిన్న క్యోటో సమావేశంలో మాట్లాడుతూ, ఆసియా వ్యవసాయాభివృద్ధి మహాసభ ఫలితాలను ఆధారంగా తీసుకొని అమెరికా, అభివృద్ధిచెందిన ఇతర దేశాల నుంచి అర్థిక సహాయం అర్థించడం జరుగుతుందన్నారు.

ఎ. సి. సమాధానాలపై శాసనసభలో రగడ

మంత్రుల పూర్తి సమాచారం తెలుసుకొని సభకు రావాలని సభాపతి ఆదేశం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్ జులై 7:

సభ్యుల ప్రశ్నలకు ఆహార వ్యవసాయశాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి పూర్తి సమాచారం అందజేయటంలేదని, ప్రతిపక్ష సభ్యులు నేడు శాసనసభలో విమర్శించారు.

శ్రీ పూలసుబ్బయ్య ప్రశ్నకు సమాధానమిస్తూ పోయిన అక్టోబరు 28వ తేదీన మార్కాపురం రెవిన్యూ డివిజనల్ అధికారి ఎరువులతో ఉన్న ఒక లారీని మార్కాపురం సమీపాన ఉండటం చూసి ఆ విషయం పోలీసులకు రిపోర్టు చేశారనీ, పోలీసులు ఆ లారీని స్వాధీన పరచుకుని నేర నిరోధ చట్టం 550 అధికరణం క్రింద కేసు నమోదుచేసుకున్నారని శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి చెప్పారు. ఒక నెల రోజుల పాటు దర్యాప్తు చేయగా, చట్ట సమ్మతమైన పర్మిట్లతోనే ఆ ఎరువులు ఉన్నట్లు వెల్లడైనందున లారీని విడుదల చేసి తర్వాతి చర్యలు ఉపసంహరించబడినవనీ ఆయన అన్నారు.

ఈ విషయంలో ఆర్. డి. వో. ఎందుకు కలుగ జేసుకుని పోలీసులకు రిపోర్టు చేశారనీ, లారీనిసెల రోజులపాటుఎందుకుపోలీసు కస్టడీలో ఉంచారని శ్రీయుతులు పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, టి. నాగిరెడ్డి, వి. శ్రీకృష్ణ, పూలసుబ్బయ్య ప్రభృతులు మంత్రిని ప్రశ్నించారు. ఎరువులు చట్టసమ్మతమైన అవసరాలకు రవాణా కావటం లేదని అనుమానిస్తున్నామని వారు అన్నారు. లారీకి పర్మిట్ ఉందో లేదో తెలుసుకోనగోరుతున్నామన్నారు.

లారీకి పర్మిట్ ఉన్నదనే తమకు సమాచారం అందినదని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు. తిరిగి వివరణ జరపాలని సభ్యులు కోరినట్లయితే జరిపించగలమన్నారు.

ఒక అనుబంధ సమస్యకు సమాధానమిస్తూ లారీ చెడిపోయిందని రోడ్డు మీద ఆగిపోయిందని మంత్రి చెప్పగా, అది తప్పని ప్రతిపక్ష సభ్యులు అన్నారు.

మంత్రి నుంచి యిలా సమాచారం రాబట్టటానికి సభ్యులు ప్రయత్నిస్తుండగా, సభాపతి శ్రీ సుబ్బారెడ్డి జోక్యం చేసుకొని, మంత్రి యిచ్చిన సమాచారం ఏదైనదో కానీ వివరమిమ్మని లాభంలేదన్నారు. సభ్యుల పక్ష ఏదైనా సమాచారం ఉంటే, అవసరమైతే మంత్రికి ఆ సమాచారం అందజేయవలసిందని ఆయన కోరారు. విషయం అంతా అనుమానాస్పదంగా ఉన్నదని ఆయన అంగీకరించారు.

లారీని ఎప్పుడు పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారో, లారీ పోలీసుల అధీనంలో ఎన్నిరోజులు ఉన్నదో తెలుపవలసిందని శ్రీ పిల్లలమర్రి కోరారు.

తమ వద్ద యింకా అధికంగా సమాచారం మేరీ లేదని శ్రీ పిల్లలమర్రి ప్రభృతుల ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. సభ్యులు కోరినట్లయితే అధిక సమాచారం తెలుసుకుంటామని ఆయన అన్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం: కనీసం అధిక సమాచారం తెలుసుకోవటం మంత్రి ధర్మం.

సభాపతి: ప్రతి మంత్రి పూర్తి సమాచారం తెలుసుకోవటం ఎల్లప్పుడూ వాంఛనీయం. సభ్యులు అడగ గల అనుబంధ ప్రశ్నలకు కూడా వారు జవాబు తెలుసుకుని ఉండాలి. కొన్ని అనుబంధ ప్రశ్నలను వారు ముందుగానే వూహించి ఉండాలి.

నేరుగా అడిగిన ప్రశ్నలకు కూడా సమాధానాలు లేకుండా మంత్రి వచ్చినట్లయితే, ప్రశ్నల అడిగి ఉపయోగమేలేదని శ్రీ టి. నాగిరెడ్డి అన్నారు. పూర్తి సమాచారంతో సభకు రావటం వారి ధర్మమని ఆయన చెప్పారు.

శ్రీ టి. నాగిరెడ్డి: దర్యాప్తు ఎంత కాలం జరిగింది ?

శ్రీ ఎ. సి.: అది తెలిసి ఉన్నట్లయితే, నేను సభ్యులందరి ప్రశ్నలకూ జవాబు చెప్పి ఉండేవాడ్ని.

మంత్రి ఈమాధాన మిస్తున్న తీరుకుతీవ్ర అభ్యంతరం తెలుపుతూ సభ్యులెల్లరూ అలాంటి సమాధానం ఎదిరించాలని శ్రీ వాగి

(మిగతా 3 వ పేజీలో)

వియత్నాంకు వార్సా రాజ్యాల మద్దతు

హనోయ్ కోరినదానిలో వియత్నాంకు వాలంటీర్లను పంపడానికి వార్సాకూటమి రాజ్యాల నాయకులు అంగీకరించారు.

వార్సా కూటమి రాజ్యాల నాయకులు బుఖారెస్ట్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయాన్ని తీసుకున్నట్లు తాష్కెంట్ రేడియో నేడు వెల్లడించింది.

వార్సా కూటమి రాజ్యాలు సోవియెట్ యూనియన్, బల్గేరియా, హంగరీ, రుమేనియా, పోలెండ్, చెకోస్లోవాకియా, తూర్పు జర్మనీలు ఒక ప్రకటనవేస్తూ వియత్నాంలో అమెరికా 'దురాక్రమణ'ను నిశితంగా ఖండించాయి.

హైఫాంగ్‌పై తిరిగి అమెరికా విమానాల దాడి

సైగాన్, జులై 7: అమెరికా విమానాలు తిరిగి నేడు ఉత్తర వియత్నాం రేవు పట్టణమైన హైఫాంగ్‌లోని ఇంధనాల గిడ్డంగులపై దాడి చేశాయని అమెరికా సైనిక కార్యాలయం నేటిరాత్రి ఇక్కడ ప్రకటించింది.

ఈ సమయంలో ఉత్తర వియత్నాం విమాన విధ్వంసక తుపాకీ దళాలు ఒక అమెరికన్ విమానాన్ని కూల్చివేశాయి.

ముఖ్యమంత్రితో ప్రతిపక్షసభ్యుల ఘర్షణ

శాసనసభలో కొద్దిసేపు అల్లరి: సభ ప్రతిష్ఠ నిల్పవలసిందిగా సభాపతి విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జులై 7:

వియత్నాంలో అమెరికా అనుసరిస్తున్న విధానానికి నిరసనగా కమ్యూనిస్టు నాయకుల ఆధ్వర్యాన నిన్న రాత్రి బయలుదేరిన ఒక ఊరేగింపును ఇక్కడి అమెరికా సాంస్కృతిక కేంద్రం సమీపాన పోలీసులు అపివేయడంపై ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డికీ, ప్రతిపక్ష సభ్యులకు మధ్య ఉద్రేకపూరితమైన వాగ్వివాదం తలెత్తించటంతో ఈవేళ రాష్ట్ర శాసన సభలో అల్లరి జరిగింది.

ఊరేగింపును నిషేధిస్తూ జారీ అయిన ఉత్తర్వు అతిక్రమణను నివారించేందుకు పోలీసులు నిన్న రాత్రి ఆ ఊరేగింపును నిలిపివేశారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, అతివాద కమ్యూనిస్టువర్గం నాయకుడు శ్రీ టి. నాగిరెడ్డి రెండు వాయిదా తీర్మానాలు ప్రతిపాదించినమీదట ఈ విషయమై శాసనసభలో చర్చ జరిగింది.

ప్రతిపక్ష నాయకులిద్దరూ తమ అభిప్రాయాలు వ్యక్తంచేసిన అనంతరం, వాయిదా తీర్మానాలలో ఒక దానిపై ప్రకటన చేయవలసిందని ముఖ్యమంత్రికి సభాపతి సూచించగా శాసనసభ కార్యాలయంలోకి ఒకరు కొద్ది నిమిషాల కితం వాయిదా తీర్మానం వచ్చిందనీ, అందుకోసమేగా ఈ సంఘటన గూర్చి తమకు తెలియదని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

ముఖ్యమంత్రి ఈమాట అనగానే, ఆయన చెప్పింది నిజంకాదని ప్రతిపక్షసభ్యులు అన్నారు. దానితో గొడవ ప్రారంభమైంది.

శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి (మితవాద కమ్యూనిస్టు) చేసిన కొన్ని వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి తీవ్రమైన ఆక్షేపణ తెల్పారు. ఆ వ్యాఖ్యలను శాసనసభా రికార్డులనుంచి తొలగించవలసిందని సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి దరిమిలా ఉత్తర్వు చేశారు.

సభలో కొన్ని పెక్కు సార్లు ఉద్రిక్తత నెలకొన్నది. ముఖ్యమంత్రి, ప్రతిపక్ష సభ్యులు ఒకరిపై ఒకరు కేకలు వేసుకున్నారు.

శ్రీ అరుట్ల రామచంద్రారెడ్డి (మితవాద కమ్యూనిస్టు) కోపంతో కేకలు వేస్తూ, మధ్యవేళం కొనసాగుతుండగా సభకు కొన్ని వందగజాల దూరంలో ఏమి జరిగిందో తెలియనప్పుడు ముఖ్యమంత్రి తమ పదవినుంచి తప్పుకోవాలని సూచించారు.

సహనం కోల్పోయి ఉద్రిక్తులు కావద్దని దానివల్ల సభప్రతిష్ఠకు హాని కలుగుతుందనీ, సభాపతి పెక్కుసార్లు సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

పై సంఘటన గూర్చి తెలియకున్నట్లయితే తెలియదని చెప్పవలసిన అవసరం తమకు లేదు. ముఖ్యమంత్రి గట్టిగా వాదించారు.

తమ ప్రకటనను కొనసాగించవలసిందిగా ముఖ్యమంత్రిని సభాపతి కోరగా, శ్రీ ఆదినారాయణరెడ్డి తాము చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని ముఖ్యమంత్రికోరారు.

"లేదు, లేదు. మేముఉపసంహరించుకోం" అని మితవాద కమ్యూనిస్టు సభ్యులు కేకలు వేయటం వినిపించింది.

శ్రీ టి. నాగిరెడ్డి: ముఖ్యమంత్రి సారణంగా కోపం తెచ్చుకునేవారు కాదు. ఆయన అంతగా కోపగించనవసరం లేదు. అందువల్ల తమ ప్రకటనను కొనసాగించవలసిందిగా నేనాయనను కోరుతున్నాను.

సభాపతి: మీరు (ప్రతిపక్ష సభ్యులు) ఏవేవో వ్యక్తులుచేసి, ఆయనను అనవసరంగా కవ్విస్తున్నారు. మీరు ఎందుకు సహనం చూపరు?

శ్రీ టి. వి. ఎన్. చలపతిరావు: అధ్యక్షా తమ నాయకత్వంక్రింద మనసభ చాలామంచి పేరు తెచ్చుకున్నది. (ప్రతిపక్ష సభ్యులు శాంతభద్రతలను గురించి (నిన్నటి సంఘటన జరిగినప్పుడు) మాట్లాడుతున్నారు గాని, కొద్ది నిమిషాల క్రితం సభలో "శాంతిభద్రతలు" ఉన్నవా?

సభాపతి: శాంతంగా ఉండవలసిందిగా సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

సభ హోదా పట్ల గౌరవం ఉంచి కవ్వింపుగా మాటలాడవద్దని కోరుతున్నాను.

సభాపతి విజ్ఞప్తి వలన ఉపయోగం కనుపడక పోయినందుకు, అధ్యక్ష స్థానం వదలి వెళ్లి పోగలమని సభాపతి హెచ్చరించారు. సభ్యుడు చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని యింకా పట్టు పడుతున్నారా అని సభాపతి ముఖ్యమంత్రి వైపు తిరిగి అన్నారు.

ముఖ్యమంత్రి: అవునండీ, అవును.

సభ్యుడు తన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని పట్టుపట్టవద్దనీ, సంఘటన వివరాలు అందరికీ తెలియుటకు వీలుగా తమ ప్రకటన కొనసాగించ వలసిందనీ, శ్రీ తెన్నేటి విశ్వనాథం ముఖ్యమంత్రిని అభ్యర్థించారు.

(మిగతా 2 వ పేజీలో)

విబంధ రాజ్యత్రయ సభ

అక్టోబర్ 21 న ఢిల్లీలో ప్రారంభం

న్యూఢిల్లీ, జులై 7: యుగోస్లావియా అధ్యక్షుడు టిటో, అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్, భారత్ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి మధ్య విబంధ రాజ్యత్రయ అధినాయక సభ అక్టోబర్ 21 నుంచి 25 వరకు న్యూఢిల్లీలో జరుగుతుందని నేడిక్కడ అధికార ప్రకటన వెలువడింది.

పోస్టేజి విక్రయానికి ప్రైవేటు వ్యాపారులకు లైసెన్సు

న్యూఢిల్లీ, జులై 7: బొంబాయి, కలకత్తా, ఢిల్లీలలో తపాలా బిళ్ళలను, కార్డులు, కవర్లు మొదలైన తపాలా స్టేషనరీని విక్రయించుటకు, ప్రయోగాత్మకంగా, దుకాణదారులు మొదలైన ప్రైవేటు ఏజన్సీలకు అనుమతి ఇవ్వటానికి తంతితపాలాబోర్డు నిర్ణయించింది.

పెద్దనగరాలలో పాయింటేతర పోస్టు ఆఫీసులకుజనం ఎక్కువగానూ, సమ్మర్దం ఎక్కువ అవుతూవుంటం చేత, స్టాంపులు, తదితర స్టేషనరీని పొరలకు సులభంగా అందించటానికి తంతితపథకం ప్రవేశపెట్టుతున్నారు. దుకాణదారులు, హోటల్ వ్యాపారస్థులు, ట్రావెల్ ఏజెంట్లు, తదితర చిన్న చిన్న వ్యాపారస్థులకు ఈ అనుమతి ఇవ్వటం జరుగుతుంది. ఇందుకు వారికి 1 శాతం కమీషను ఇస్తారు. 10 వేల జనాభాకి ఒక లైసెన్సు చొప్పునమంజూరుచేయటంజరుగుతుంది.

బొంబాయికి ప్రధాని రాక

బొంబాయి, జులై 7—ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, న్యూఢిల్లీనుంచి ప్రత్యేక విమానంలో కెయిరో వెడుతూ నేడిక్కడకు వచ్చారు.

విమానాశ్రయంలో మహారాష్ట్ర గవర్నర్ డాక్టర్ పి. వి. చెరియన్, ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్, ఎయిర్ ఇండియా అధ్యక్షులు శ్రీ జె. ఆర్. డి. టాటా ప్రభృతులు ఆమెకు స్వాగత మిచ్చారు.

ప్రధాని కొద్ది సేపు ఇక్కడవుండి కెయిరో వెడతారు.

ఢిల్లీలో వీడ్కోలు

న్యూఢిల్లీ, 7—ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి నేటి రాత్రి ప్రత్యేక విమానంలో బొంబాయి బయల్దేరి వెళ్లారు. ఆమె అక్కడనుంచి అరబ్ రిపబ్లిక్, యుగోస్లావియా, రష్యాలు వెడతారు.

ఢిల్లీ విమానాశ్రయంలో ప్రధాన మంత్రికి ఉపరాష్ట్రపతి జాకీర్ హుసేన్, జెకోస్లావాకియా మంత్రి శ్రీ పందా ఇతర క్యాబినెట్ మంత్రులు, పార్లమెంటు సభ్యులు, దౌత్య ప్రతినిధులు మనోజ్ఞమైన వీడ్కోలు ఇచ్చారు.

నాల్గవ ప్రణాళికలో

రష్యాచే భారత్‌కు రు833కోట్లసహాయం

—అశోక్ మెహతా సూచన

న్యూఢిల్లీ, జులై 7:

నాల్గవ ప్రణాళికలో ప్రభుత్వరంగంలో పరిశ్రమలకు యంత్రాల దిగుమతికై భారత్‌కు రష్యా 833 కోట్ల రూపాయల ఋణం ఇవ్వవచ్చునన్నది తన వ్యక్తిగతమైన అందనా అని ప్రణాళికా మంత్రి శ్రీ అశోక్ మెహతా నేడు సూచించారు.

మాస్కో నుంచి వచ్చిన తర్వాత శ్రీ అశోక్‌మెహతా పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ రష్యా అంతర ప్రాయంగా సాయం ఇవ్వలేదని స్పష్టం చేశారు.

శ్రీమతి ఇందిరాగాంధి మాస్కో వెళ్లినప్పుడు కాని, లేక కోసిగిన్ భారత్ వచ్చినప్పుడు కాని రష్యా అభిప్రాయం తెలియగలదని ఆయన అన్నారు. సంవత్సరకాలంలో శ్రీ మెహతా మాస్కో వెళ్లడం ఇది రెండవ సారి.

వాల్గవ ప్రణాళిక, అయిదవ ప్రణాళికలలో భారత్ యంత్రాల నిర్మాణ కార్యక్రమం రూపొందించడంలో తన నిపుణుల సహకారం అందించడానికి రష్యా మాత్రప్రాయంగా అంగీకరించిందని మెహతా చెప్పారు.

భారత్‌లో వ్యవసాయం, మత్స్య పరిశ్రమ, ఉన్నత సాంకేతిక విద్య, శాస్త్రీయ పరిశోధనా రంగాలలో రష్యాకు ఆసక్తి కలుగచేయడంలో తాను విజయం సాధించానని ఆయన అన్నారు. ఇంత వరకు రష్యా సహాయం పారిశ్రామిక, విద్యా రంగాలకుమాత్రమే పరిమితమై ఉన్నదనీ, ఇపుడు ఇతర రంగాలకు కూడా విస్తరింప బడిందని ఆయన అన్నారు.

భారత్ అభివృద్ధి పట్ల రష్యా ఆసక్తి కలిగి ఉన్నదనీ, భారత్‌పట్ల దృఢమైన సుహృద్భావం కలిగి వున్నదనీ, లోగడులాగే సహకారం అంద చేయడానికి సిద్ధంగా ఉన్నదనీ అభిప్రాయంతో తాను స్వదేశం తిరిగి వచ్చినట్టు ఆయన పేర్కొన్నారు.

'ఆంధ్రపత్రిక' టెలిఫోన్ నంబర్‌లు

విజయవాడలో ఆటోమాటిక్ ఎక్స్‌ఛేంజి ప్రారంభం వలన మా కార్యాలయములోని టెలిఫోను నెంబర్లు 9-7-1966 తేదీ సాయంత్రం 5-30 గంటలనుంచి ఈక్రింది విధముగా మార్పు చేయబడునని మా ఏజెంట్లు, కిరస్సాం డెంట్లు, ఇతరులు గమనించ ప్రార్థన.

సంపాదకవర్గం 5667
ఆఫీసు (అన్ని డిపార్ట్‌మెంట్లు)....5226 P.M.B.X

గాంధివీధి విజయవాడ-3 మేనేజర్ "ఆంధ్రపత్రిక"

అత్తిలి గ్రామపంచాయితి
(పశ్చిమ గోదావరి జిల్లా)
బెండరు నోటీసు

యీ దిగువ పేర్కొనిన పనులకు, తే. 15—7—66 సం. తేదీ సాయంత్రం 4 గంటలవరకు సీల్డు బెండర్లు యీ పంచాయితీ ఆఫీసులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారి పేరుగాని వారిచే అధికారము పొందిన మరి ఒకరుగాని తీసుకొనబడును. పదరు బెండర్లు అదేరోజు సాయంత్రం 4—30 గంటలకు తెరువబడును. మిగిలిన వివరములు యీ ఆఫీసునుండి పొందవచ్చును.

పని వివరము

అత్తిలి గ్రామపంచాయితి ఏరియాలో పక్కా కాలువకు గ్రావెలు కట్టుట. 2 ఎస్టిమేట్లు.

ఎస్టిమేట్ మొత్తం : రు. 10,000/—
ధరావత్తు : రు. 500/—

(సంతకం) నత్యనారాయణమూర్తి,
కార్యనిర్వాహకాధికారి.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

నోటిఫికేషన్ నెం. (8) 1966-67

ఆంధ్రప్రదేశ్ జనరల్ సబార్డినేట్ సర్వీసులకు సరోగసి రిక్రూట్‌మెంటు ద్వారా, మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు—4 మరియు మోటార్ వెహికిల్ అసిస్టెంటు ఇన్‌స్పెక్టర్లు మరియు ఇంజినియరింగుకై 4—8—66 నాడు 5—00 గం.ల వరకు దరఖాస్తులు కోరబడుతున్నవి. ఈ ఉద్యోగము లన్నియు స్త్రీలకు తాత్కాలికమైనవి. మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ల ఉద్యోగములు పురుషులకు మరియు మోటార్ వెహికిల్ అసిస్టెంటు ఇన్‌స్పెక్టర్ల ఉద్యోగములు ఐదేండ్ల కాలమునకు లోగడ హైదరాబాద్ స్టేట్ ఉద్యోగములుగా ఉంటూ ప్రస్తుతము ఆంధ్ర రాష్ట్రానికి కలిసిపోయిన ప్రాంతములందు 15 సంవత్సరముల అంతకుపైన వివాహ అర్హతలుగల వారిచే భర్తీచేయుటకై రిజర్వు చేయబడినవి. కాని ఇట్టి అభ్యర్థులు కావలసిన సంఖ్యలో లభించకున్నయెడల ఇతరవిధముల వారైయుంటూ ఈ వివాహార్హతలేని అభ్యర్థులచే భర్తీచేయబడును.

అర్హతలు : (i) ఆంధ్ర టెక్నలాజికల్ బోర్డు ఎగ్జామినేషన్ బోర్డు వారిచే హైదరాబాద్ టెక్నలాజికల్ డిప్లొమా సర్టిఫికేట్ బోర్డువారిచే ఇవ్వబడిన మోటార్ మెకానికల్ ఇంజినీరింగ్ డిప్లొమా లేదా (ii) మోటార్ డ్రైవింగ్ లైసెన్సు కనీసము మూడుయేండ్లకంటే తక్కువ కాకుండా మోటారుబండ్లు నడుపుటలో అనుభవంతో మరియు భారీయైన రవాణా వాహనాలు నడుపు సామర్థ్యము గలిగినట్లు సర్టిఫికేట్‌ను పొందియుండవలెను.

వయస్సు : 1—7—66 వ తేదీ నాటికి 18 సంవత్సరములకంటే ఎక్కువగాను, 30 సంవత్సరములకంటే తక్కువగాను వుండవలెను. వయోపరిమితియందు తగ్గింపులు పొందు తగినట్టి వ్యక్తుల వివరములు "అభ్యర్థులకు సూచనలు"వారు యిచ్చు సలహాలు వగైరాలు" అందు చూడవచ్చును.

ఫీజు : చెల్లించవలసిన ఫీజు రు. 10/— యిందుమూలగా పనిచేసినవారికి (జి. ఎన్. ఏ. స్థానికులతోసహా) మరియు షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు తెగల వారికి మరియు వికలాంగ ప్రాంతములలోని వెనుకబడిన తరగతుల వారికి ఫీజు చెల్లింపులయందు మినహాయింపు చూపబడును.

జీతము : ఈ ఉద్యోగమునకు ఈ క్రింది విధముగా జీతము స్కేళ్లు ఉండగలవు:—
(i) మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ : రు. 220—10—300—15—375.
(ii) మోటార్ వెహికిల్ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ : రు. 125—5—150—7½—180. డిప్లొమా హోల్డర్లు రు. 145 నుండి ప్రారంభింపబడుదురు.

దరఖాస్తు ఫారములను మరియు పూర్తి వివరములను సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, హైదరాబాద్‌వారికి పై ఉద్యోగములు పేరు తెలియపరుస్తూ వ్రాసి పొందవచ్చును. ఇట్లు అభ్యర్థులు వ్రాయునపుడు అసిస్టెంట్ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌వారికి చెల్లింపబడునట్లు తేది 28—6—66 న లేక అటు తరువాత పొందిన రు. 0—50 పైబడగల క్రాస్డ్ ఇండియన్ పోస్టల్ ఆర్డరును మాత్రము, స్వంత అడ్రసు వ్రాసి 0—25 పైసల స్టాంపు అంటించిన 25cmX10cm కవరును జతపరిచి పంపవలెను. సులభమైన పద్ధతిలో పంపని అభ్యర్థనలు గమనింపబడవు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సంక్షేమ మండలి
కావలయును

1. హైదరాబాద్‌వద్ద బాలసేవిక శిక్షణకోర్సులో శిక్షణ పొందదలచిన (స్త్రీల)అభ్యర్థినులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. (ఈకోర్సు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వములచే ప్రభుత్వ, స్థానిక సంస్థలలో ఉద్యోగములకు గుర్తింపబడినది)

2. కోర్సు కాలవ్యవధి : 11 నెలలు, వయసు : 18—35 యేండ్ల మధ్య. అర్హతలు : ఎస్. ఎస్. ఎల్‌సి లేక మెట్రిక్యులేషన్ లేక హైస్కూల్ ఫైనల్‌లో ఉత్తీర్ణత (రెండు సంవత్సరములలో ఉపకారవేతనముగలిగి యుండుట అదనపు అర్హతగా పరిగణింపబడును) స్టైపండు: నెలకు రు 50/—. విద్యాబోధన తెలుగులో జరుపబడును. హాస్టల్ నివాసము నిర్బంధము.

3. కోర్సు విజయవంతముగా పూర్తిచేసిన అభ్యర్థినులు ప్రాథమికపాఠశాలలలో బాలసేవికల లేక ఉపాధ్యాయినుల ఉద్యోగములకు అర్హులగుదురు.

4. ఈ క్రిందివిధంగా చేసి పేర్పు చేయబడిన వారికి ప్రాధాన్యత గలదు.
(ఎ) వ్యవసాయసహ సంఘములచే నడుపబడుచు సర్టిఫైడబడిన, ప్రభుత్వసహాయముగల సంక్షేమసంస్థలు. (బి) రాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహాసంఘము. (సి) పంచాయతీలు, మునిసిపల్‌కార్పొరేషనులు. (డి) రాష్ట్ర ఆరోగ్య, విద్య, సాంఘికసంక్షేమము మరియు అభివృద్ధి శాఖలు.

5. దరఖాస్తులు అందరికీ అర్హనైన కింగ్ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ చైల్డ్‌వెల్‌ఫేర్, 6—3—1186, బేగంపేట, హైదరాబాద్—16. వారికి అభ్యర్థుల పేరు, వయసు, పూర్తి చిరునామా, విద్యార్హతలు, శిక్ష సంక్షేమంలో అనుభవము, వివాహితా? భర్త్రవిహీనయా లేక అవివాహితయా అను విషయము, శిక్షణానంతరము గ్రామీణ ప్రాంతములలో పనిచేయుటకు అమోదము వగైరా వివరములతో పంపవలయును.

దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు తేది 1966 జూలై 15

ఇంటర్వ్యూకు పిలువబడిన వారు ఎటువంటి ప్రయాణ భత్యములకు అర్హులుకారు. దరఖాస్తు దారులకు 1—6—66నాటికి 18 సం. వయస్సు పూర్తియై యుండవలెను.

(సం.) టి. కూకూర్ వి హరీంద్రసాదే, కార్యనిర్వాహకాధికారి.

VISTAS

ఏజెంట్లు కావలెను

మంచి కమిషన్‌పై మా శాల్వలు, షర్టింగులు విక్రయించుటకు ఏజెంట్లు కావలెను. శాంపిల్సు ఉచితము. బహుమతులు అదనము. JajjuKnitting Works ChauraBazar, Ludhiana

తోట అమ్మకం

ఒంగోలు తాలూకా, సంతనూతలపాడు చెరువు ప్రక్కన సుమారు 4 ఎకరములలో పెద్ద బావి, G. E. C. ఎలెక్ట్రిక్ మోటారు D.P. పంపుసెట్టుతో సాగుబడిలో వున్నది. వెల రు. 15000/— కావలసినవారు:— Box No. 1727, c/o ఆంధ్రపత్రిక, మద్రాసు—1 వారికి వ్రాయగోరడమైనది.

పొడగట్లపల్లి పంచాయితి
బెండరు ప్రకటన

తూర్పుగోదావరిజిల్లా, కొత్తపేట తాలూకా పొడగట్లపల్లి గ్రామ పంచాయితీకి రు.17300/—లు విలువగల లోడ్లు పనులు చేయుటకుగాను సీలువేయబడిన బెండర్లు 15—7—66తేది సాయంకాలము 4 గంటల వరకు వర్సంచ్‌గారివద్ద తీసుకొనబడును. పదరు బెండరు, హోజైన సంకాంట్రాక్టర్ల సమక్షమున పదరుతేది సాయంకాలం 4—30 తెరువబడును. బెండరుడిపాజిటు రు. 100కి రు. 5—00 లు చొప్పున చెల్లించవలయును. బెండరు షరతులు ఎస్టిమేట్లు వివరములు ఆఫీసు పనివేయు కాలములో ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

(సం.) కె ఎస్. ఎన్ బంగారు రాజు,
సర్పంచ్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు
(ప్రాజెక్ట్స్) వింగ్

బెండరు నోటీసు నెం. TP/25/66

7' x 5' x 5' కొలతలు గల 'ఉక్కు పాంటూనులు'నమ్మలు చేయుటకై ఆవసరమైన వచ్చాని పూర్తి వివరములను జతపర్చిన సీలువేసిన బెండర్లు డూప్లికేటులో లూప్రకింది పదతి కుమదారునికి, దొరలు చేయగోరబడుచున్నవి.

పై బెండర్లు అన్నియు 30—7—66 తేదీ మ. 2 గంటలవరకు అందుకొనబడి, అదే రోజు మ. 3 గంటలకు అప్పట్లో హాజరుకాగోరు బెండర్లు లేక వారి ప్రతినిధులయెదుట తెరువబడును. బెండరు ఫారముల సెట్టు విలువ సెట్లు టాక్సుతోసహా రు. 5—10. (రూపాయలు అయిదు, పైసలు పది మాత్రం.) బెండరు ఫారములు, షరతులు మరియు పూర్తి వివరములుగల స్పెసిఫికేషనులు (డ్రాయింగులు మరియు జయూనా సామ్మి వివరములు కావలసినవారు బెండలు ఫారము సెట్టు ఖరీదు చెల్లించి, 8—7—1966 తేదినుండి 16—7—66 తేదివరకు యే పని దినములలోనైన యీ క్రింది సంతకముదారు నుండి పొందవచ్చును. బెండరు దాకుమెంట్ల విలువ తిరుగు జమరాదు. దానిని బ్యాంకు డ్రాఫ్ట్ రూపంలో ఆంధ్రప్రదేశ్, కర్నూలు జిల్లా, మార్కాపూరునందలి స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచిమీద బ్యాంకు డ్రాఫ్ట్ రూపంలో "ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, వర్క్‌షాప్స్ అండ్ స్టోర్సు డివిజన్, శ్రీశైలం ప్రాజెక్టు, శ్రీశైలం, కర్నూలుజిల్లా, ఆంధ్రప్రదేశ్" వారి పేరుమీద చెల్లించవలెను. లేక ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలోని ప్రభుత్వ ట్రెజరీలు లేక సబ్ ట్రెజరీలయందు "P. W. Remittances-III-Other Remittances" అనే భాతాకు పై ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, వర్క్‌షాప్స్ అండ్ స్టోర్సు డివిజన్ వారిపేర జమకట్టి, పొందిన బ్యాంక్ డ్రాఫ్ట్ లేక చలానా, దరఖాస్తులకు జతపర్చి పంపవలెను. బెండరు దాకుమెంట్లకై పంపు దరఖాస్తుల కన్సల్టింకి, రు. 5—10 లు చలానా లేక బ్యాంకి డ్రాఫ్టు జతపర్చి మోడరిం టెండింగ్ ఇంజనీరు, సీ. డబ్ల్యు. డి, మెకానికల్, సర్కిల్ శ్రీశైలం ప్రాజెక్టు కాలని, శ్రీశైలం, కర్నూలుజిల్లా, ఆంధ్రప్రదేశ్ వారికి పంపవలెను.

తేది 15—7—66 తరువాత బెండరు దాకుమెంట్లు విక్రయించుటకై దరఖాస్తులు అందుకొనబడవు. బెండరు ఖరీదు క్రింద పోస్టల్ ఆర్డర్లు, మనియార్డర్లు, యే స్థితిలోకూడా అంగీకరింపబడవు.

(సి. సంజీవరావు),
శ్రీశైలంప్రాజెక్టు, కర్నూలుజిల్లా. ఆంధ్రప్రదేశ్. } మోడరిం టెండింగ్ ఇంజనీరు, సీ.డబ్ల్యు.డి. మెకానికల్ సర్కిల్.

పి. ఎల్. 480 స్థానే కొత్త కార్యక్రమం

ఈ సంవత్సరాంతంనుంచి ప్రారంభం : అమెరికా విదేశాంగమంత్రి రస్క్ వెల్లడి

టోక్యో, జూలై 7 :

ప్రస్తుత పి ఎల్ 480 స్థానే ఈ సంవత్సరాంతాన ఒక నూతన కార్యక్రమం ప్రారంభం కాగలదని అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్ రస్క్ నిన్న క్యోటోలో అమెరికా - జపాన్ మంత్రుల సంఘ సమావేశంలో తెల్పారు.

"స్వాతంత్ర్యంకోసం ఆహారం" అన్న పేరుతో కొనసాగనున్న ఈ కార్యక్రమం, అభివృద్ధిచెందుతున్న దేశాలకు ఆహారం విషయంలో స్వయంసమృద్ధిని సాధించడానికి తోడ్పడుతుంది.

ఆసియాలో వ్యవసాయరంగంపట్ల అత్యధిక శక్తిహూపి, అమెరికా సహాయం చేస్తుందని శ్రీ రస్క్ చెప్పారు. ఈ ఆకురాలుకాలంలో ఆసియా వ్యవసాయాభివృద్ధి మహాసభను ఏర్పాటు చేసేందుకు, ఆసియా వ్యవసాయాభివృద్ధినిధిని ఏర్పాటుచేసేందుకు జపాన్ జరుపుతున్న కృషిపట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

ఆసియాలో వ్యవసాయాభివృద్ధికి తోడ్పడేందుకు జపాన్ అమెరికా దేశాలు సన్నిహితంగా సహకరించి కృషిచేయాలని జపాన్ విదేశాంగమంత్రి శ్రీ ఎట్‌సు సబురోషినా సూచించారు.

చైనాతో వాణిజ్యంపై భేదాభిప్రాయాలు

చైనాతో వాణిజ్యం సమస్యపై అమెరికా, జపాన్ దేశాల మధ్య కల అభిప్రాయభేదాలు, రెండురోజుల చర్చల అనంతరం కూడా సమసిపోలేదు.

వర్తక, ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన అమెరికా జపాన్ సమిష్టి సంఘం నిన్న, నేడు సమావేశమై ఈ సమస్యను చర్చించింది.

ఫ్రాన్సు ఋణం

పారిస్, జూలై 6—భారత్, ఫ్రెంచి ప్రభుత్వాల మధ్య ఉత్తరాల మార్పిడి జరిగిన తర్వాత భారత్‌కు ఫ్రెంచి ప్రభుత్వం 170 లక్షల డాలర్ల ఋణం సహాయాన్ని అందజేయగలదని ఇక్కడ తెలియవచ్చింది.

శాసనసభలో అల్లరి

(1 వ పేజీ తరువాయి)

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : సభ్యుని (తెన్నేటి) తీర్పు మాకేం అక్కరలేదు.

ముఖ్యమంత్రి : ఆయన (ప్రతిపక్ష సభ్యుడు) తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని నేను వాంచిస్తున్నాను. అట్టి మాటలు ఉపసంహరింపబడాలని సభ్యుత నిర్దేశిస్తున్నది. (బిగ్గరగా) ఉపసంహరించుటకు సమ్మతించక పోతే ఆయన దానికి అపరాధం చెల్లించుకోవలసి ఉంటుందండీ.

శ్రీ కృష్ణ : రాజీపార్టీ జరపటం డీసెన్సీయేనా ?

మళ్లీ సభలో మొట్ట మొదట ఏర్పడిన గందరగోళం, అరుపులు, బల్లలు చప్పుడు చేయటం, కొనసాగింది.

అప్పుడు సభాపతి ముఖ్యమంత్రి ప్రకటన చేయనక్కరలేదని చెప్పి, తరువాత అంశం చేపట్టారు.

సభాపతి : పూర్తిగా ఉల్లేఖం చెందటం, ముఖ్యమంత్రికి అడ్డురావటం నిష్ప్రయోజనం. సభ్యులు ఏదో ముందు ఆలోచించుకొని సభకు వచ్చివట్టుంది.

దీనికి మితవాద కమ్యూనిస్టులు బిగ్గరగా లేదు, లేదు అని అరిచారు.

వాయిదా తీర్మానాలు ప్రవేశ పెట్ట వలసిందీ లేనిదీ రేపు నిర్ణయించ గలనని సభాపతి ప్రకటించారు.

అంతకు ముందు, తీర్మానంపై మాట్లాడుతూ, శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, నిన్నటి పోలీసుల ప్రవర్తన బట్టి వారికి జీతాలు అమెరికా ప్రభుత్వం ఇస్తున్నదా ? లేక రాష్ట్ర ఖజానా నుంచి ఇస్తున్నదా అని అనుమానం కలుగుతున్నదన్నారు.

అద్దెమిల్లు పాట

చీమలపాటిలో పెల్లరుమిల్లు జూలై 10వ మధ్యాహ్నం 2 గంటలకు పాట పెట్టబడును. అడ్రసు: తమ్మల గోపాలకృష్ణయ్య, చీమలపాడు, విజయవాడ తా. కృష్ణా(మాదవచ్చును)

నెల్లూరు మునిసిపాలిటీ
బెండరు నోటీసు

ఈక్రిందతెలిపిన రకముట్రాక్టరుమరియు రోలురులను సరఫరా చేయుటకు సీలు వేసిన బెండర్లు ఈక్రింది సంతకముదారునికే 23—7—1966 తేది సా. 4 గంటలవరకు మునిసిపల్‌ఆఫీసులో అందుకొనబడును. అందుకొనబడిన బెండర్లు అదే రోజు సా. 4.30 గంటలకు హాజరయిన బెండరర్ల ఎదుట తెరువబడును. ఆసక్తిగల బెండరుదారులు 23—7—66వ తేదీ అలోగా రు1250/ లు డిపాజిట్టు చేసి చలానాను బెండరుకు జతపర్చకలెరు.

1. సిలిండర్ల సంఖ్య — 4 నెంబర్లు
2. హార్స్‌పవర్ — 22 H.P.
3. బాడీ సమూనా — కోపెన్

మునిసిపల్ ఆఫీస్, నెల్లూరు.4.7.66 | (సం) టీవీ.ఎం. మురుగేశ్ స్పెషల్ ఆఫీసర్.

ట్రైనింగ్

ఆంధ్ర ఆయుర్వేదిక్ వెటర్నరి కాలేజి
మారిస్‌పేట, వైజాగ్—2
(ఎఫిలియేటెడ్ టు ఆంధ్ర యూనివర్సిటీ)

ఫౌండర్: "అభినవసరోజిని" డాక్టరు యశోజిల్ల శ్రీరాములు చౌదరి. ఉత్సాహవంతులు రైతులు పశువులకునిరుద్యోగులకుపశుపైద్య శిక్షణ లివ్వబడును. శిక్షణ కాలపరిమితి 10 నెలలు. ఉచితశిక్షణ. కనీసవిద్యార్హత మూడవఫారం పాసు కావలెను. యోగ్యతలనుబట్టి ప్రభుత్వోద్యోగములకు అర్హులగుదురు. ఆగస్టు 1 నుండి శిక్షణ ప్రారంభమగును. జూలై 25 వరకు అ కేషను ఫారము పూర్తి చేసి పంపవలయును. అప్లికేషను ఫారము ప్రాస్పెక్టసు 50 పైసలు. పలయువారు ప్రిన్సిపాల్, యోగక్షేమ రామకృష్ణారావు ఎ. వి. ఎస్. ఎం. అండ్. ఎస్.

ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ - నోటిఫికేషన్
No. 1525/Acad•1/66-3
Dated ; 1—7—66

బి.ఎస్‌సి.(అగ్రి.) బి.వి.ఎస్‌సి., బి.ఎస్‌సి. (హోమ్‌సైన్సు), బి.ఇడి. (హోమ్‌సైన్సు) మరియు ఎమ్. ఎస్‌సి. (అగ్రి), (వీటియన్) కోర్సులలో చేరుటకు దరఖాస్తు ఫారములు అయా కాలేజీల ప్రిన్సిపాల్సునుండి పొందుట కున్న భర్తీచేసిన దరఖాస్తులు యీ యూనివర్సిటీ కాలేజీల ప్రిన్సిపాల్సుకు చేరుటకు చేయుటకున్ను తేది 16—7—66 కదవటి దినముగా నిర్ణయింపబడినదని తెలియజేయుచున్నది. ఆ తేదీకి తరువాత తాళలగు దరఖాస్తులు అందుకొనబడవు.

క్యాంప్‌ఆఫీస్: "దిలోకుష", సోమాజీగూడా, హైదరాబాద్—4 | ఎం. శ్రీరాములు, రిజిస్ట్రార్



ఈ నెల 5 వ తేదీన న్యూఢిల్లీలో సమావేశమైన కాంగ్రెస్ కార్యనిర్వాహక సమావేశంలో పాల్గొన్న శ్రీ సురార్జీదేశాయి, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ కామరాజు.

అమెరికా విమానాలపై రాకెట్ల ప్రయోగం

ఉత్తర వియత్నాంలో యుద్ధ పరిస్థితి : మరి కొన్ని నూనె గిడ్డంగులు విధ్వంసం

సైగాన్, జూలై 7 :

అమెరికా ఫైటర్, - బాంబర్ విమానాలు ఉత్తర వియత్నాంలోని లక్ష్యాలపై నిన్న పెద్ద పెట్టున జరిపిన దాడుల సందర్భంగా, వాటిపై భూమినుంచి అలలు అలలుగా రాకెట్లుప్రయోగించబడ్డాయనీ, అయితే ఒక్క విమానం కూడా నష్టం కాలేదనీ అమెరికా ప్రతినిధి ఒకరు నేడు చెప్పారు.

అమెరికా నౌకా, విమానబలాలకు చెందిన విమానాలు, ఉత్తరవియత్నాం సైనికప్రాంతంలోని నూనెగిడ్డంగులమీద, రాకెట్ల ప్రయోగ కేంద్రాలమీద 106 సార్లు దాడులు జరిపాయని ఆయన తెల్పారు.

అమెరికన్ విమానాలమీద మొత్తం 27 లేదా 29 రాకెట్లు ప్రయోగించబడినట్లు తొలి వార్తలు తెల్పుతున్నాయనీ, ఆ రాకెట్లు విమానానికు సుమారు 700 అడుగుల దూరంలో ఉండగానే విమానీలో ప్రేలి పోయాయనీ ఆయన వివరించారు.

ఊనాంగ్‌వద్దగల అమెరికన్ నౌకాస్థావరం లోని రెండు హాక్‌విమానాల రాకెట్లు గత వారంలో ప్రమాదవశాత్తు ప్రేలాయనీ, అయితే ఆస్తిపాస్తులకుగాని, జనానికిగాని వీటివల్ల ఎట్టివాని సంభవించలేదనీ కూడా ఆయన చెప్పారు.

హనోయికి వాయువ్యంగా చైనా సరిహద్దు సమీపానగల ప్రాంతంనుంచి అమెరికన్ విమానాలమీద రాకెట్లు ప్రయోగించబడ్డాయి.

దాడికి వెళ్లిన ఎఫ్—105 అమెరికన్ విమానాలపై నాలుగు రాకెట్లు ప్రయోగ కేంద్రాలు ఏడు రాకెట్లను ప్రయోగించాయి. అయితే విమానాలు త్వరత్వరగా ఆ కేంద్రాలను దెబ్బతీశాయి.

నాలుగు అమెరికన్ విమానాల కూల్చివేత

ఉత్తరవియత్నాం భూభాగంపై నేడు నాలుగు అమెరికన్ విమానాలు కూల్చివేయబడినట్లు ఉత్తర వియత్నాం వార్తాసంస్థ తెల్పింది.

ఖైదీలుగా పట్టుబడిన డజన్లకొద్దీ అమెరికన్ విమానబల సిబ్బందిని నేటిరాత్రి హనోయి వీధులలో త్రిప్పారనీ, "అమెరికన్ విమానబల దొంగలకు మరణిక్షణ విధింతాలి" అంటూ ప్రజలు నినాదాలు చేశారనీ కూడా ఆ వార్తా సంస్థ పేర్కొన్నది.

ఖైదీలను చూచేందుకు వేలాదిజనం వీధులలో గుమిగూడారని కూడా తెలియచేసింది.

శ్రీ సంజీవయ్య హైదరాబాద్ రాక
విమానాశ్రయంలో ప్రముఖుల స్వాగతం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 7: భారత్ పరిశ్రమలమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య సౌరశక్తిఅభివృద్ధి సంస్థ శ్రీ కొత్త రఘుపతి రామయ్య యివాళ మధ్యాహ్నం ఢిల్లీనుంచి విమానంలో హైదరాబాద్‌కు వచ్చినప్పుడువిమానాశ్రయంలో వారికిమనమన్నివిధాల స్వాగతం యివ్వబడినది. మంత్రులు శ్రీ మాకాల రామచంద్రారెడ్డి, శ్రీ పి.వి.జి. రాజు, శ్రీ ఎ.బలరామిరెడ్డి శ్రీ ఎం. ఆర్. అప్పారావు, శ్రీమతి సదారెడ్డి శ్రీ విమానాశ్రయానికి వచ్చారు.. వారుగాక అనేక మంది శాసనసభ్యులు, రాష్ట్రకాంగ్రెస్‌సభ్యులు, పంచాయతీసమితులఅధ్యక్షులు, పౌరులు, మంత్రులు కిట్టదేవులుగారు కృష్ణమూర్తి సమర్పించారు.

విమానాశ్రయానికి వచ్చిన ఇతర ప్రముఖులలో శ్రీయులు బూరుల నరోత్తమరెడ్డి, లాజరాసేశ్వరరావు, సిద్దూరాజు వెంకట్రావు, అనంతసంజీవరెడ్డి, పి. రామచంద్రారెడ్డి, ఎస్. లక్ష్మీ నరేంద్ర, కె. ఎస్. నారాయణ, కొత్తూరి సీతయ్య గుప్తా, కొక్కొండ వీరభద్రయ్య, విద్రావి సత్యనారాయణ, జంగం వెంకటరావు, ఎస్. టి. పి పట్టాభిరామారావు, రాజా శ్రీ పిత్రాయ కృష్ణాంధ్రజనబహదూర్, పి.చెట్టి సత్యనారాయణ మూర్తి, సి.మాధవరెడ్డి, కె. రాజమల్లు, సుధాకర్‌రెడ్డి, రత్నప్పా, యూసీ రావు, గోపిదేవగారెడ్డి, రామోదరరెడ్డి, సుజేంద్రరెడ్డి, ఎ. నారాయణరెడ్డి, పి.కరుణాకరరావు, ఆర్.శివరామిరెడ్డి, జన్నారెడ్డి, టి.ఎం.జానకమ్మ, తాడేపల్లిరెడ్డి, సింగరయ్యగారు, పి.వి. వెంకట్రావు, కోవి రామయ్య పౌరులు, పుల్లకాట్టు వీరరావు, జయంతి, దంటుభాస్కరరావు, కడమాలపాడ్డి, సీలాంబలరావు భక్తు, డాక్టర్ నాగా, శ్రీ పివతల రంగారెడ్డి ప్రభృతులు ఉన్నారు.

శ్రీ సంజీవయ్య, శ్రీ రామయ్య లేక్ వ్యూ అతిథిగృహానికి వెళ్లారు. శ్రీ కె. కేశవరెడ్డి, శ్రీ ఎం. సి. రెడ్డి, శ్రీరామచంద్రారెడ్డి ప్రభృతులతో కొద్ది సేపు సమాలోచనలు చేశారు.

గుడివాడలో ఎండ తీవ్రత

నీటి సప్లయిలేక ఊడ్చిన చేలు మాడుతున్నవైనం

గుడివాడ, జూలై 6: ఇక్కడ అధిక వైశాఖ మాసంలాగా ఎండలు, ఉష్ణవాయువులతో కాస్తున్నాయి. ఇంతవరకు వీచో, ఎప్పుడో నాలుగు చినుకులు పడటంతప్ప ఇంతవరకు వర్షం అన్నమాటే లేదు. జూన్ నెలలో కాలవలకు నీళ్లు వదులుతున్నారని ఎంతోఖరీదు పెట్టి ఆకు కొని రైతులు పొలాలకు నాట్లు వేశారు. నీరు సరిగా సరఫరా లేక, ఈ మండు టెండలకు వూడ్చిన చేలు మాడిపోతున్నాయి. ఈ ఎండ ఇంకొకవారం యిలా ఉంటే వూడ్చిన పొలాలు బాగా దెబ్బతిని రైతులకు తీరని నష్టం వస్తుందంటున్నారు.

పట్టణంలో విద్యుచ్ఛక్తి సరఫరాకూడా ఎంతమాత్రం బాగుండలేదు. అటువరిశ్రమలు ఇటు వ్యాపారమునకు కూడా నష్టం వాటిల్లుతోంది. మొన్న పగలంతా విద్యుచ్ఛక్తి లేనే లేదు. స్థానిక సినిమాలు కూడా పగలు 2.30 గం. రాత్రి 9.30 గం. ప్రదర్శనలు మాత్రమే ఇస్తున్నారు.

ఇది యిట్లా ఉండగా ప్రతిరోజూ స్థానికంగాగాని, లేక చుట్టుప్రక్కల ఎక్కడో అక్కడ అగ్నిప్రమాదం జరగకుండా ఉండటం లేదు.

గతవారంలో కైకలూరు తాలూకా వరహాపట్నం గ్రామంలో వీరబసేని కోదండరావు యజ్యగారి 200 ఎకరముల గడ్డివాము 100 బళ్ళ జనపకట్టతో, అగ్ని ప్రమాదమునకు గురియయింది. సుమారు పదివేలు నష్టం వాటిల్లింది. స్థానిక అగ్నిమాపకదళం ఆఫీసరు శ్రీ యం. గోపాలకృష్ణయ్యతమసిబ్బందితో వెళ్లి మంటలుఆర్పటానికి రెండు రోజులు పట్టిందిఅన్నారు. ఇటువంటి ప్రమాదాలు అటుపాకిసీతపల్లి గ్రామాదులలో కూడా తటస్థించినవి.

శ్రీలంక సైన్యాధికారి జనరల్ ఉడుగుమా అరెస్టు

ఫిబ్రవరి సైనిక కుట్ర సందర్భంగా

కొలంబో, జూలై 7 : శ్రీలంకలో డిప్టీ సేనా నాయకే ప్రభుత్వమును పడగొట్టటానికి గత ఫిబ్రవరి 17వ తేదీన జరిగిన పలవంతం కాని సైనిక కుట్ర పురస్కరించుకొని, శ్రీలంక సైన్యాధికారి, మేజర్ జనరల్ ఉడుగమాను అరెస్టు చేశారు.

బుఖారెస్ట్, జూలై 6: నేటి ఉదయం వార్సా ఒప్పందపు దేశాల ప్రధాన అధినాయక సమావేశం. అయ్యారక సోవియట్, పోలిష్, హంగేరియన్ కమ్యూనిస్టు నాయకులు విడిగా కల్పుకుని చర్చలు జరిపారు.

ఋణ విముక్తి చేసినే రైతులకు ప్రయోజనం

క్షామనివారణ తీర్మానంపై చర్చలో శాసనసభలో పలువురి విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జూలై 7 :

క్షామపీడిత ప్రాంతాలలో రైతులు విపరీతంగా అప్పులకు లోనైనారని, వారిని ఆ అప్పుల బాధనుండి విముక్తి చేయడానికి తోడ్పడే చర్యలు తీసుకొంటేతప్ప క్షామ నివారణ పథకాలవల్ల సామాన్య ప్రజలకు కించిత్తు కూడా లాభం చేకూరదని అనేక మంది సభ్యులు నిన్న ముఖ్యమంత్రి ప్రతిపాదించిన అధికార తీర్మానంపై జరిగిన చర్చలో పాల్గొంటూ తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు

(శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి (కాం) కమ్యూనిస్టు) తీర్మానంపై చర్చను ప్రారంభిస్తూచిన్న రైతులకు పుష్కలంగా ఋణాలపై మారటోరియం ఇవ్వనట్లయితే, ప్రభుత్వం రూపొందించే ఏపథకమైనా, ధనికభూస్వాములకు మాత్రమే లాభం చేకూర్చుతుందని అన్నారు.

రైతులబాధల ఉపశమనానికి సత్వర చర్యలు తీసుకోనట్లయితే, తిరుపతి తీర్మానం ప్రజలలో ఉత్సాహాన్ని కల్గించదని ఆయన అన్నారు.

ఈ సందర్భంలో ఆయన వివరాలను ఉదహరించారు. తిరుపతిమహాసభతీర్మానానికి సత్వర చర్యలతోసంబంధం లేదని వచ్చే సాక్ష్యాధిక్య ఎన్నికలబృహస్పత్యమెత్తుకుంటిదనుకేంద్రప్రభుత్వంపై ప్రయోగించేయడానికి ఇది ఉద్దేశింపబడినట్లు కన్పిస్తున్నదని శ్రీ ఆదినారాయణరెడ్డి చెప్పారు.

(శ్రీ జి.సి.కొండయ్య (కాం) మాట్లాడుతూ రాయలసీమలోఅనావృష్టి క్షామపరిస్థితులకు ప్రకృతి పరిస్థితులే కారణమని, అందుకు ప్రభుత్వం కారణంకాదనిఅన్నారు. శాస్త్రీయ దృక్పథంతో, సమగ్రాభివృద్ధి జరపడమే ఈ సమస్య పరిష్కారానికి మార్గమని ఆయన అన్నారు.

శ్రీ టి. నాగిరెడ్డి (అతివాద కమ్యూనిస్

,భుత్వ వ్యయంలో 0 శాతం కోత

ప్రాలకుప్రధానిసూచన:ఆహారపరిస్థితిపై

,బినకు 19న ముఖ్యమంత్రులసభ ఏర్పాటు

న్యూఢిల్లీ, జులై 7:

న్ని రాష్ట్రాలుకూడా ప్రభుత్వ వ్యయంలో పదిశాతం
ోత విధించాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ
ాంచిందారు.

భుత్వ వ్యయంలో పొదు
గురించి చర్చించడానికి,
పరిస్థితిని సమీక్షించడానికి జూలై
ఖ్యుడ రాష్ట్రాల ముఖ్యమంత్రుల
శాన్ని ప్రధాని ఏర్పాటు చేశారు.
రల అదుపుదలకు కేంద్ర, రాష్ట్ర
త్వాలు తీసుకొన్న చర్యలను కూడా
మావేశంలో పరిశీలిస్తారు.
ఖ్యమంత్రుల సమావేశానికి ముందు
రాష్ట్రాల ప్రణాళిక కార్యదర్శుల
శం జరుగుతుంది. కేంద్రమంత్రి
కార్యదర్శి శ్రీ డి. ఎస్. జోషి అధ్య
మావేశంలో ఈ సమావేశంలో ఆర్థిక పరి
ంతిని పరిశీలిస్తారు.
ధాని మంత్రి అన్ని రాష్ట్రాల
మంత్రులకు టెలిగ్రాములు పం
, ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని తట్టు
పి, ద్రవ్యోల్బణం పెత్తడులను నివా
నికి పొదుపు అవసరమని పేర్కొ
తెలుస్తున్నది.పదిశాతం పొదుపుసాధించ
ప్రభుత్వ వ్యయాన్ని వెంటనే పరిశీ
మని ముఖ్యమంత్రులను ప్రధాని సూచిం
చారు.

టెలిగ్రాములు పంపడానికి ముందు
15వ ప్రధాని అన్ని రాష్ట్రాల
మంత్రులకు స్వయంగా లేఖలు
రు. ఆ లేఖలో ఆమె రూపాయి మార
విలువ తగ్గింపును గురించి ప్రస్తా
ఆర్థిక క్రమశిక్షణ అవశ్యకతను
పి పేర్కొన్నారు. అభివృద్ధి కార్య
మాలు సమర్థంగా, సక్రమంగా అమలు
నికి చర్యలు తీసుకోవాలని కూడా
రాష్ట్రాలను కోరారు.
లేఖను రాష్ట్రాల ముఖ్యమంత్రుల
ప్రోత్సాహకరమైన సమాధాన
ంది. ప్రభుత్వ వ్యయాన్ని గురించి
నే పరిశీలన జరిపి, పొదుపు ప్రతిపాద
రూపొందించ గలమని ముఖ్యమం
లు ప్రధానికి హామీ ఇచ్చారు.
రాష్ట్రాలు రిజర్వ్ బ్యాంకు నుంచి
కొనే అప్పులను క్రమబద్ధం చేసి
న్నట్టయితే ప్రతిపాదనలను ముఖ్య
మంత్రుల సమావేశం పరిశీలిస్తుంది. లోగడ
రాష్ట్రాల రిజర్వ్ బ్యాంకు నుంచి తీసు
న్న అప్పుల పై కేంద్రం లోటు ఆర్థిక
నాన్ని ఎదుర్కొనవలసి వచ్చింది. ఇపుడు
ద్రవ్యోల్బణం పెత్తడులను అరికట్టేందుకై
వ్య మయినంతవరకు లోటు ఆర్థిక విధా
న్ని తగ్గించాలని కేంద్రం ప్రయత్నిస్తు
న్నది.

వ్యయకర్తనంపై కేంద్రంచే
సంఘం ఏర్పాటు

కేంద్ర ప్రభుత్వం వ్యయాన్ని పరిశీ
ంచి, గరిష్ఠ స్థాయికి పొదుపు సాధించే
మార్గాన్ని చూడడానికి కార్యదర్శులతో చిన్న
సంఘాన్ని ఏర్పాటు చేయవలసిందిగా మంత్రి
వర్గ కార్యదర్శికి ప్రధాని ఇందిరా గాంధి
సూచించారు.
లోగడ రెండు మాసాలలో ఆహార పరి
స్థితి కొరత క్లిష్టంగా ఉన్నప్పుడు లోటు
రాష్ట్రాలకు ఉపయోగ పడడానికి మిగులు
రాష్ట్రాలు లియ్యం కాని, గోధుమలు కాని
సమకూర్చి పంపాలని కోరుతూ ఆమె మిగులు
రాష్ట్రాలకు లేఖలు వ్రాశారు.

—:o:—

పాక్ గూఢచారుల
ముఠా విచారణ

శ్రీనగర్, జులై 7—అతి ముఖ్యమైన
కొంతమంది పాకిస్తానీ గూఢచారులను రెం
తొమ్మిదవ తేదీన శ్రీనగర్‌లో విచారణ జరుపు
టాని ఇక్కడ విశ్వసనీయంగా తెలియ
వచ్చింది.

—:o:—

ప్రధాన న్యాయమూర్తిగా
శ్రీ ఎన్.డి. కృష్ణారావు: నేడే ప్రమాణస్వీకారం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 7: ఆంధ్రప్రదేశ్
హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎన్. డి.
కృష్ణారావును, గవర్నర్ రేపు ఉదయం
9—45 గంటలకు రాజభవన్‌లో ఆంధ్ర
ప్రదేశ్ హైకోర్టు ప్రధానన్యాయమూర్తిగా
ప్రమాణస్వీకారం చేయిస్తారు.
శ్రీ కృష్ణారావును రాష్ట్రపతి ఆంధ్ర
ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా
నియమించారు. శ్రీ మనోహర్ పెన్నాడ్‌స్థానే
శ్రీ కృష్ణారావు నియమితులయ్యారు.

శ్రీ శంభుప్రసాద్

హైదరాబాద్ జులై 7: ఆంధ్రప్రదేశ్
పంచాయతీలు శ్రీ శివలింగ శంభుప్రసాద్
కడపకు విమానంలో మద్రాసునుండి హైద్రా
బాద్ వచ్చారు.

న్యూయార్క్ స్టాక్ మార్కెట్

న్యూయార్క్, జులై 7

ప్రారంభ ధర	22.23
ముగింపు ధర	22.25

రాష్ట్ర కాంగ్రెసు రాజకీయాలు
త్వరలో పి. వి. జి రాజు
పైఖరి నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 7: కేంద్రవాణి
పరిశ్రమల మంత్రులు శ్రీయుతులు, ఎస్.
సంజీవరెడ్డి, డి.సంజీవయ్యగారల గౌరవార్థం
ఈ 9 వ తేదీన తాము చేయమన్న విందు అనం
తరం రాష్ట్ర కాంగ్రెసు రాజకీయాలపై
తమ వైఖరిని నిర్ణయించుకోగలమని, రాష్ట్ర
ప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాలమంత్రి
ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘం సభ్యుడు
శ్రీ పి. వి. జి. రాజు తెల్పారు.

శ్రీయుతులు సంజీవరెడ్డి బ్రహ్మానంద
రెడ్డి గారలను కలవటమే ఇంతవరకు తమ
ప్రధాన లక్ష్యంగాఉంటూవచ్చింది శ్రీ రాజు
"ఆంధ్రపత్రిక" ప్రతినిధితో ప్రత్యేకంగా
జరిపిన గోష్ఠిలో చెప్పారు.

9 వ తేదీ విందుకు మరి కొందరు ఇతరు
లతోపాటు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద
రెడ్డిని, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి.
తిమ్మారెడ్డిని కూడా ఆహ్వానించామని ఆయన
చెప్పారు. ముఖ్యమంత్రి, ప్రదేశ్ కాంగ్రెసు
అధ్యక్షుడు ఆ విందుకు రాజామని అన్నట్లు
తెలియచెప్పిరందనీ, అందుకు "వీలౌతున్నా
మనీకూడా ఆయన అన్నారు.

పడవ తలక్రిందులై
ఆరుగురి మృతి
భీమవరం సమీపాన దుర్ఘటన

హైదరాబాద్, జులై 7—పశ్చిమ గోదా
వరి జిల్లాలోని భీమవరంవంచి ఏప పడుకు
గ్రామానికి నిన్న ముప్పయిమంది ప్రయా
ణికులను తీసుకుపోతున్న ఒకబోటు, తీవ్ర
మైన గాలి తాకిడికి తల్లక్రిందులైన కారణంగా
ఆరుగురు వ్యక్తులు నీటిలో మునిగి పోయా
రని, ఇక్కడ అధికారవర్గాలకంగా సమాచారం
అందింది.
పడవవారు పడుకక్రిందినుంచి ఒక వ్యక్తి
శరీరాన్ని వెలికితీశారు. మిగతా మృతదేహాల
కోసం అన్వేషణ కొనసాగుతున్నది.

ఎ. సి. ప్రకటనపై రగడ

(1 వ పేజీ తరువాయి)

రెడ్డి అన్నారు.

శ్రీ తెన్నేటి: సమాచారం అందజేయటా
నికి మంత్రి విముఖులుగా ఉన్నారని స్పష్టంగా
తెలుస్తూనే ఉంది. మీరు మమ్మల్ని అంత
చులకనగా చూడకూడదు. శాలలమంత్రిని,
మంత్రి సభాపతిని, సభ్యులను తక్కువచేస్తు
న్నారు.

శ్రీ వాగిరెడ్డి: సభకు యిది అవమాన
కరం (సభాపతి వైపు తిరిగి) ఇలాంటి సందర్భా
ల్లో మేము ఏం చెయ్యాలో చెప్పగలరా ?

సభాపతి: మంత్రికి ఆశాభావ్తూ సమా
చారం అందజేసి ఉండాల్సిందేనని నేను మన
స్ఫూర్తిగా భావిస్తున్నాను. సభకు రాబోయే
ముందు మంత్రులు తమ ఇళ్లల్లో ఏం
చేస్తారో అర్థం కావటంలేదు.

మంత్రి పద్మ ప్రస్తుతం ఉన్న స్థితిని
తెప్పించి, అవసరమైన సమాచారం అందులో
ఉందో లేదో చూడవలసిందని శ్రీ పిల్లలమర్రి
సభాపతిని కోరారు. తమ వద్ద పెద్ద ఫైలు
ఉన్నప్పటికీ మంత్రి సమాచారం యివ్వటం
లేదన్నారు. అప్పటికప్పుడే ఆ ఫైలును
తెప్పించి చూడవలసిందని పెక్కు మంది
సభ్యులు సభాపతిని కోరారు.

శ్రీ తెన్నేటి: ఇప్పుడు మనం ఒక ప్రతిష్ఠం
భన పరిస్థితి వస్తున్నాము. మంత్రులు
ఇంతకంటే చెప్పం అనే పరిస్థితులు
వస్తున్నాయి. సభ విన్నపాలు పరిస్థితిలో
ఉండిపోతున్నది. ప్రజాస్వామ్యం ఆశయం
యిదేనా ? ఈ విషయాన్ని కూలంకషంగా
చర్చించి, ప్రతిష్ఠంభన పరిస్థితిని అధిక
మించేందుకు ముఖ్యమంత్రిని, ప్రతిపక్ష
వాయకులను సభాపతి సమావేశ పరచాలని
నేను భావిస్తున్నాను.

—:o:—

ఫ్రాన్స్ నుంచి పాలపొడి
సప్లయి

న్యూఢిల్లీ, జులై 7: భారత్‌కు రెండవ
దఫా ఫ్రాన్స్ పాలపొడి ఉచితంగా సప్లయి
చేయబడ్డది. గతఫిబ్రవరిలో ఫ్రాన్స్ 5000
టన్నుల పాలపొడి సప్లయి చేసింది. తదనంతరి
ఈనెలలో 2000 టన్నుల పాలపొడి అంద
జేస్తున్నది.

నూనెల కంట్రోలు ఉత్తర్వు రద్దు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 7: 1966 వ
సంవత్సర ఆంధ్రప్రదేశ్ నూనెలు(ధర, కం
ట్రోలు) ఉత్తర్వును ప్రభుత్వం రద్దుచేసింది.
ఇది వెంటనే అమలులోకి వస్తుంది.

హిమగిరి శిఖరాన్ని అధిరోహించి తిరిగివచ్చిన గుజరాత్ విశ్వవిద్యాలయ బాల బాలికల బృందం ఈ నెల 4 వ తేదీన
ఉపరాష్ట్రపతిని దర్శించినప్పటి ఫోటో.

ప్రధాని రేడియో ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

చెప్పారు.

భారత్ పాకిస్తాన్ సంబంధాలను ప్రస్తు
సమ్మా తాష్కెంట్ ప్రకటనను పూర్తిగా
అమలు పరచేందుకు తాష్కెంట్ ఆశయాన్ని
పునరుద్ధరించేందుకు పాకిస్తాన్‌తో చర్చలు
జరిగి ప్రారంభించాలని భారత ప్రభుత్వం
వారన్నట్లుగ ప్రధాని పునరుద్ఘాటించారు
విభేదాలను న్యాయ సమ్మతంగా, శాశ్వతంగా
పరిష్కరించుకొనటం సాధ్యమనే తాము విశ్వ
సిస్తున్నామన్నారు.

సరిహద్దులకు అంటు వైపుల మంచి
మరింత స్వేచ్ఛగా ఇతోధికంగా మనుషుల
లాకపోలు, సమాచారం రవాణా జరగాలని
ఆమె కోరారు.

సంయుక్త అరబ్ రిపబ్లిక్, యుగోస్లా
వియా, సోవియెట్, యూనియన్‌లకు తమ
యాత్రల, భారత్‌కు ఆ దేశాలు, ప్రజలకు
సద్భావనలు చిహ్నాలని ఆమె అన్నారు.

త్వర త్వరగా మారిపోతున్న ప్రస్తుత
ప్రపంచంలో, శాంతియుత సహజీవనం
ప్రాముఖ్యం పెరిగిందనీ, పాత సంబంధాలు తెగి
పోయి బహుళ కేంద్రీకృత అధికార పద్ధతులు
ఆవిర్భవించినప్పటికీ నిబంధ విధానాలకి అచ్చిత
మైన ప్రాధాన్యం ఉన్నదని ప్రధాని ఉద్ఘాటిం
చారు.

ఇటీవల జరిగిన అణ్వస్త్ర పరీక్షలు తమను
ఎంతగానో దుఃఖపరిచినవనీ, 'యుద్ధక్రీడలు'
వద్దని శ్రీమతి గాంధి అన్నారు.

దేశీయ సమస్యలను గురించి ప్రస్తావిస్తూ
ఇటీవం ప్రచటించబడిన దిగుమతుల నిబంధ
నలు ఎగుమతుల పల్ల, రాయన్న మాసాలలో
పరిశ్రమికోత్పత్తి క్రమక్రమంగా పెరగ
గలదని ప్రధాని చెప్పారు.

దేశాన్ని ఎదుర్కొంటున్న పెక్కు ఇతర
సమస్యలపై 'ఆర్థిక నిర్ణయాలు' గై కొనా
లని కోరుతున్నట్లు మాచినా, సభ్య
మైనంత విస్తృతంగా సంప్రదింపులు జరిపి
అవసరం పొందిన పిమ్మటనే నిర్ణయాలు
గైకొనవలసి వస్తుందని ఆమె స్పష్టం చేశారు.

కొండ ప్రదేశాలు, అడవులు జీవితాలు
మెరుగుపడాలని తాను ఆత్రుతగా ఉన్నానని
ప్రధాని అన్నారు. అస్సాంలోని కొండ జిల్లాలపై
ఏటాస్కార్ సంఘం సూచించిన నివేదికను
మంత్రివర్గ ఉపసంఘం పరిశీలిస్తున్నదని,
అందరినీ సంప్రదించిన పిమ్మట ఈ సంఘం
ప్రభుత్వ పరిశీలనకుగాను ప్రతిపాదనలను
రూపొందిస్తుందని ఆమె చెప్పారు.

"కొండలో ఉన్నా మైదానాలలో ఉన్నా,
సత్వరాభివృద్ధికి ప్రత్యామ్నాయం ఏదీ లేదు.
ఈ విధానంలోనే భాగ్యోదయం, భద్రత
యిమిడి ఉన్నాయి. భౌగోళికంగా కూడిన ప్రణా
ళికలు మాత్రమే చాలవు. వాటిని అమలు
చేయాలి. నిర్వహణలో ఉదాసీనత, అపజయం
క్షమార్హం కావు" అని ప్రధాని ఉద్ఘాటిం
చారు.

—:o:—

భారత్‌కు జపాన్
ఆర్థిక సహాయం
మరొక నెలరోజులలో
నిర్ణయం సంభవం

టోక్యో, జులై 7—భారత్ నాల్గవ ప్రణాళి
కకు ప్రపంచ బ్యాంకు అంచనాకే 90 కోట్ల
డాలర్ల అప్పుకన్న పరిమాణంలో ఆ పాటా
పడిరాణాన్ని సమకూర్చుకొనడానికి జపాన్
ప్రభుత్వానికి ఒక నెల రోజులు పడుతుందని
జపాన్ ప్రభుత్వంలోని సీనియర్ అధికార
ఒకరు నేడిక్కడ తెలియజేశారు.
భారత దేశపు ఆహారాలు గురించి
ప్రపంచ బ్యాంకు అందజేసిన నివేదికను
జపాన్ ఆర్థిక, అంతర్జాతీయ వాణిజ్య, పరిశ్ర
మల, విదేశ వ్యవహారాల శాఖలు ఇంకా పరిశీ
లిస్తున్నాయని ఆయన చెప్పారు.

—:o:—

లంగ్లేవద్ద సంఘర్షణ
మిజో విద్రోహులపక్షాన
హెచ్చు నష్టం

ఆయిజాల్, జులై 7—ఇక్కడకు దక్షిణంగా
నున్న లోయప్రాంతపు ఛద్రదా టౌనుకు,
మిజో విద్రోహులకు మధ్య నిన్న జరిగిన
సంఘర్షణలో మిజో విద్రోహుల పక్షాన
హెచ్చు నష్టం సంభవించినట్లు ఇక్కడకు
తెలియచేర్చినది. సంఘర్షణలో మిజో విద్రో
హులు కొన్ని రైఫిళ్లు, మరి కొన్ని పరికరాలను
పోగొట్టారు.

ఉత్తర కాశీవద్ద
బస్సు ప్రమాదం
15 మంది యాత్రికుల మృతి
18 మందికి గాయాలు

జైప్రదేశ్, జులై 7: మొన్న, ఉత్తర
కాశి సమీపాన 25 మైళ్ల దూరంలో ఒక
బస్సుపై మట్టిపెళ్లలు విరిగిపడిన ఫలి
తంగా, 15 గురు మరణించారు. 18 మం
దికి గాయాలు తగిలినవి.
ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన
వారంతా యాత్రికులు. వారిలో 11 మంది
గ్వాలియర్‌కు చెందినవారు. ముగ్గురు జమ్మూ
ప్రాంతం వారు. ఒకరు లక్నో వాసి.
గాయపడిన వారు అనుపశ్రేలో కోలు
కొంటున్నారు.

మద్రాసు, జులై 6: బొంబాయి నుంచి
ఐ. ఏ. సి. విమానంలో నేటి మధ్యాహ్నం
ఇక్కడకు వచ్చిన ఇద్దరు ప్రయాణికుల
దగ్గర నుంచి 120000 రూపాయం విలువ
గల్గిన 800 తులాల బంగారాన్ని కస్టమ్స్
అధికారులు స్వాధీనపరచుకొన్నారు.

భారత్‌కు రష్యా
ఆర్థిక సహాయం
అశోక్ మెహతా హర్షం

మాస్కో, జులై 6: భారత ప్రణాళిక
మంత్రి శ్రీ అశోక్ మెహతా భారత పారి
శ్రామికాభివృద్ధికి ఎంతో ఆవశ్యకం అయిన
ఆర్థిక సహాయం అందచేస్తున్నందుకు భారత
దేశం సోవియెట్ యూనియన్ పట్ల కృత
జ్ఞతాభావం కలిగివున్నదని పేర్కొన్నారు.
ఎప్పటి విధంగానే, భారతదేశ అవసరాలకు
సోవియెట్ యూనియన్ అవగాహన, సాను
భూతి, సహకారంలో సహాయం అందిస్తున్న
దని ఆయన అన్నారు.
నాల్గవ ప్రణాళికలో భారత దేశానికి సో
యెట్ సహాయం గురించి మాస్కోలో అధికారు
లతో చర్చలు జరిపామని శ్రీ మెహతా పేర్కొ
న్నారు. రాగి ఖనిజ త్రవ్వకం, మొదలైన
కొత్త ప్రాజెక్టులలో సోవియెట్ సహాయం
గురించి కొన్ని సూచనలు చేశామన్నారు.
ప్రభుత్వ రంగంలోని ప్రాజెక్టులకు అవ
సరమయ్యే యంత్రాలను కొనుగోలు చేయు
టకు సోవియెట్ యూనియన్ ఇచ్చిన వర్తకపు
బుణాలు ఉపయోగపడగలవని శ్రీ మెహతా
చెప్పారు. "ఇదివరకటివలెనే మా సమస్యల
గురించి పరి అయిన అవగాహన, మా అవసరా
లను ఆదుకొనటం సోవియెట్ యూని
యన్ చేస్తున్నదని చెప్పటానికి నాకు ఆనం
దంగా వుంది." అని శ్రీ మెహతా ప్రకటిం
చారు.

—:o:—

వియత్నాంలో శాంతి
ప్రధాని ఆశాభావం

(1వ పేజీ తరువాయి)

(వియత్నాం అంతర్జాతీయం పర్యవేక్షక
బృందం సభ్యులు) ప్రతినిధులను కలుసు
కొని భారత్ ప్రతిపాదనలను తెలియ జే
శారని శ్రీమతి గాంధి చెప్పారు. మన ప్రతిపా
దనల పట్ల వారి వైఖరి ప్రతి కూలంగా లేదని
ఆమె అన్నారు.
ఉత్తర వియత్నాం కాన్సుల్ జనరల్
కూడా నేడు విదేశాంగ శాఖ అధికారులను
కలుసుకొని భారత్ ప్రతిపాదనలను తమ
ప్రభుత్వానికి నివేదించగలమని చెప్పారని ప్రధాని
తెలియజేశారు. (భారత్ ప్రతిపాదనల పట్ల
కాన్సుల్—జనరల్ వైఖరి కూడా ప్రతికూ
లంగా లేదని అధికార వర్గాల్వారా ఇక్కడ
తెలియవచ్చింది).
వియత్నాంలో శత్రు చర్యలకు స్వస్తి చెప్ప
డానికి తాను కొన్ని ప్రతిపాదనలను చేయ
డానికి ముందు వాటి విషయమై భారత్‌కు,
ఇతర దేశాలకు మధ్య దభ్యత స్థాయిలో
ఎలాంటి సంప్రదింపులు జరగలేదని శ్రీమతి
ఇందిరా గాంధి అన్నారు.
వియత్నాంలో శాంతి పరిరక్షణకు అదనపు
బాధ్యతను స్వీకరించడానికి భారతదేం
సిద్ధంగా వున్నదని రేడియో ప్రసంగంలో
పేర్కొన్న అంశాన్ని వివరించవలసిందని కోరగా
శాంతిని పరిరక్షించడానికి ముందు శాంతిని
నెలకొల్పవలసి వున్నదని, అదనపు బాధ్యత
అంటే భారతీయ సైనికులను వియత్నాంకు
పంపడంలాంటి అని జవాబిచ్చారు.
తాను మాస్కో చేరక ముందే, భారత
ప్రతిపాదనలు సోవియెట్ నాయకులకు అంద
గలవని ఆమె అన్నారు. సోవియెట్ నాయ
కులతో చర్చలకు అజెండాఅంటూ లేకుండా
పట్ల వివిధ విషయాలు ప్రస్తావనకు రాగల
వని, అవి దేశాన్ని సందర్శించవలసిందిగా
రాశారాలం శ్రీతం రష్యా ప్రభుత్వం పంపిన
ఆహ్వానాన్ని పురస్కరించుకునే తాను ఇప్పుడు
మాస్కో వెడుతున్నానని ఆమె తెలిపారు.
భారత్ ప్రతిపాదనల గురించి హోచిమిన్క
లాను ఎలాంటి లేఖను వ్రాయలేదని ఆమె
చెప్పారు. పాకిస్తాన్‌తో మంచి మైత్రితో,
మెలగవలసిందిగా సోవియెట్ యూనియన్
భారత్‌ను ఒత్తిడి చేస్తున్నదా అని ఒక విలే
ఖరి అడిగారు.
మరింత మైత్రి అంటే అర్థమేమిటని
ప్రధాని ఎదురు ప్రశ్న వేశారు. పాకిస్తాన్‌లో
మనం మైత్రీ భావంతో మెలగడాన్ని రష్యా లభి
లషిస్తున్నదని ఆమె చెప్పారు.

బ్రిటన్ వైఖరి

లండన్, జులై 7: బ్రిటిష్ విదేశాంగ
మంత్రి శ్రీ మైకేల్ స్టీవార్ట్ నేడు కామన్స్
సభలో హామ్లాడుతూ, వియత్నాం పరి
స్థితిని అంచనా వేయడంలో ఉద్దేశంలో భారత
ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి కొత్త చొర
వను కొనియాడుతున్నారని చెప్పారు.
(శ్రీమతి గాంధి ప్రయత్నం ఫలించ గలదని
బ్రిటిష్ ప్రభుత్వం ప్రగాఢంగా ఆశిస్తోందని
ఆయన అన్నారు.

ఎరువుల పంపిణీకి
కార్డుపద్ధతి ఏర్పాటు
ఎ. సి. ప్రకటన: పంటలకు ప్రాధాన్యమిచ్చి
సరఫరాకు ఆదేశాలిచ్చినట్లు వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 7:

రైతులకు సక్రమంగా, సకాలంలో ఎరువులు సరఫరా
అయ్యేలా చూచేందుకు, రాష్ట్రంలో త్వరలోనే కార్డు
పద్ధతి ప్రవేశపెట్టబడుతుందని ఆహార, వ్యవసాయశాఖా
మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి నేడు శాసనసభలో వెల్ల
డించారు.
ఎరువుల పంపిణీలో జిల్లా అధికారులు
ఎన్నోఅక్రమాలు చేస్తున్నారని కాంగ్రెస్
వారితో సహా పెక్కు మంది సభ్యులు ఫిర్యా
దులు చేశారు. ఎరువుల బ్లాక్‌మార్కెట్
కాకుండా నిరోధించేందుకు సరైన చర్యలు
గైకొనకపోవటంపట్ల వారు ఆందోళన
ప్రకటించారు.
సాధ్యమైనంత త్వరలో కార్డు పద్ధతిని
ప్రవేశపెట్టడానికి చర్యలు గైకొనబడుతున్న
వని మంత్రి చెప్పారు. ఎరువుల పంపిణీ
విషయంలో స్థానికులతో పున్న ఆధిక పంటలకు
ప్రాధాన్యమివ్వాలని వ్యవసాయ మంత్రివర్గ
ఉపసంఘం గత అక్టోబర్‌లో నిర్ణయించిం
దని ఆయన అన్నారు.
ఒక అదనబడ్డ ప్రశ్నకు సమాధానమిస్తూ
చౌకు ఉత్పత్తిదారులకు కేంద్ర కోటాలోనుంచి
మాత్రమే ఎరువులు సప్లయి చేయబడుతున్న
వని ఆయన చెప్పారు.
సూపర్ ఫాస్ఫేట్‌పై కంట్రోలు లేక
గించబడినదని, ప్రైవేటు ఉత్పత్తిదారులు
ఎరువులను స్వేచ్ఛగా మార్కెట్‌లో అమ్ము
లున్నారని శ్రీ సుబ్బారెడ్డి ప్రకటించారు.
ధరలను కాపాడే ఉద్దేశంతో, ఉత్పత్తి అయిన
దాంట్లో 30 శాతం సరకును ప్రభుత్వం
కొనుకుంటున్నదని ఆయన అన్నారు.
అంతకుముందు శ్రీ పి. వి. రామన్న
ప్రశ్నకు సమాధానమిస్తూ, వెంటనే ఎరు
వుల వినియోగించవలసి వున్న ప్రాంతాలకు,
పంటలకు ప్రాధాన్యమిచ్చి ఎరువుల పంపిణీ
జరగాలని వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఇచ్చిన
ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారని మంత్రి
చెప్పారు.

తిరుపతిసభకు పి.సి.సి.
అధ్యక్షుల హాజరు
శాసనసభలో ప్రతిపక్షాల ప్రశ్నల వర్షం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 7— న్యాయవాణి
జ్యాల గురించి చర్చించడానికి ఇటీవం తిరు
పతిలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశానికి
రాజకీయ పక్షాల నాయకులను ఆహ్వానించ
నందుకు ప్రతిపక్ష సభ్యులు నేడు రాష్ట్ర
ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శించారు.
ఇతర పార్టీల వారిని మినహాయించడమను
ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ప్రదేశ్ కాంగ్రెస్
అధ్యక్షులను మాత్రమే పిలిచినందున
వారు తమ అభ్యంతరాన్ని తెలిపారు.
శాసన సభలో ఈ అంశంపై నేడు
పలువురు సభ్యులు అడిగిన అనేకప్రశ్న
లకు ముఖ్య మంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద
రెడ్డి జవాబిస్తూ, సమావేశానికి అన్ని రాజ
కీయ పక్షాల నాయకులను ఆహ్వానించాల్సిన
విషయం రాష్ట్ర ప్రభుత్వానికి తట్టలేద
న్నారు.
మద్రాసు, మైసూరు రాష్ట్రాల రెవిన్యూ
మంత్రులు, రెండు రాష్ట్రాల పి. సి. సి. అధ్య
క్షులు సమావేశానికి హాజరైనారని అయన
చెప్పారు. శాసన సభ్యులందరినీ కూడా
ఆహ్వానించామని, బిల్లా పరిషత్తులు, పంచా
యతీ సమితుల అధ్యక్షులు వెళ్లామన్నారని
ఆయన తెలిపారు. ప్రజా జీవనంలో ప్రముఖ
పాత్ర వహిస్తున్నందువల్ల పి. సి. సి. అధ్య
క్షులను ఆహ్వానించామని ఆయన పేర్కొ
న్నారు.
పి. సి. సి. అధ్యక్షులు సమావేశానికి హాజ
రయ్యారా అని శ్రీ పిల్లలమర్రి రామయ్య
అడిగారు. పి. సి. సి. అధ్యక్షులు సభలో
పాల్గొన్నారని, శాసన సభ్యులను కూడా
ఆహ్వానించామని ముఖ్యమంత్రి జవాబిచ్చారు.
దానిపై ప్రతిపక్ష సభ్యులు "లేదు, లేదు"
అని అన్నారు.
మిలవాడ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పంకా
పత్యనారాయణ మాట్లాడుతూ లంచం,
కట్నమంటే అతి ముఖ్యమైన ప్రజా సమస్య
అని గురించి చర్చించడానికి సమావేశం
ఏర్పాటయినప్పుడు ఇతరరాజకీయపక్షాల నాయ
కులను ఎందువల్ల ఆహ్వానించలేదని అడిగారు.
శ్రీ బ్రహ్మానందరెడ్డి: మేము ఆహ్వానించ
లేదు.
ప్రతి పక్ష సభ్యులు (దిగ్భ్రమగా)—ఎందు
వల్ల ?
ప్రతి పక్షాలు అంతగా దోహదం కాబోవని
బహుశావారు (ప్రభుత్వం) భావించి వుండ
వచ్చునని సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి
అన్నారు.
ముఖ్యమంత్రి: లేదండి, అది నిజంకాదు.
మాకు ఆ విషయం తట్టలేదు.
శ్రీ తెన్నేటి విశ్వనాథం (ప్రదేశ్ కాంగ్రెస్
అధ్యక్షుని పక్షాన ముఖ్యమంత్రి ఆహ్వానించారా లేక,
పి. సి. సి. అధ్యక్షుడు తనకు తానుగా సమా
వేశానికి హాజరయ్యారా ? పరిషత్తుల నాయ
కులను కూడా ఆహ్వానించి వుండవలసింది.
ముఖ్యమంత్రి: సమావేశంలో అనేకవిధాలా
లను చర్చించాలనిమొదటఅనుకున్నాము. అందు
చేతనేపి.సి.సి.అధ్యక్షులను పిలిచాము. అన్ని ప్రతి
పక్ష నాయకులను ఆహ్వానించాలని మాకు తట్ట
లేదు.
శ్రీ పిల్లలమర్రి—అన్ని పార్టీలలో ఇది
(కాంగ్రెసు) కూడా ఒకటి.దీనికేమీ కొమ్ములు
మొలవలేదు. అసలు ఈ సమావేశం క్షామ
నివారణ గూర్చేనా, మరింకే వ్యవహారం కోస
మైనా ఏర్పాటు చేశారా ?
ముఖ్యమంత్రి: సుఖ్యంగా క్షామ నివారణ
గూర్చి,
శ్రీ పిల్లలమర్రి—సుఖ్యంగా అంటే
అది గాక ఇంకేమైనా పార్టీ వ్యవహారాలు
న్నాయా ?
ముఖ్యమంత్రి: అతివాద, మితవాదుల
వ్యవహారాల గురించి చర్చించలేదు,(కాంగ్రెస్
సభ్యుల వైపునుంచి నవ్వు).
మీరేమిటి ఈ పద్ధతి తిరిగి జరగరాదని

వివాహము సతు - ముందు - వెనుక

బాల్య ప్రాయములో వృద్ధత్వం పొందివుంటు దాంపత్యజీవనమునందు సుఖము పొందుటకు, పోయిన శక్తిని తిరిగి పొందుటకు ఎటువంటి కారణంచేతనైన మీరు బలహీనతపొందివుంటే నిర్గుణపడవద్దు. నేడే డాక్టర్ చౌదరి గారిని సంప్రదించి పోయిన శక్తిని బలపరచుకోండి.

చౌదరి డిస్పెన్సరి.

బ్రాంచ్: ఉడిపికేఫ్ రూంనెం.1, ఆంధ్రప్రభ ఆఫీస్ ప్రక్క, గాంధినగరం, విజయవాడ—3. నెం. 2, రిచ్ స్ట్రీట్, పి. ఆర్. అండ్ సన్స్ వెనుకప్రక్క, మపుంట్‌రోడ్, మద్రాసు—2.

ఆంధ్ర యూనివర్సిటీ - ప్రకటన

యూనివర్సిటీ వారిచే ప్రయివేట్ అభ్యర్థులు హాజరగుటకు అనుమతించబడిన అన్ని పరీక్ష లకుసంబంధించిన 'ఫ్లడ్వన్ ఫీజ' 1967 మార్చి పరీక్షల మొదలు 50రూ. నుండి 75రూ. లుగా పెంచబడినదని యిందుమూలముగా అందరికి తెలియచేయబడుచున్నది.
పై రుసుములు మార్చు పగ్గిరాలపల్ల దరఖాస్తులు అలస్యంగా సరఫరా చేసినందున 1967 మార్చి పరీక్షలకు మాత్రము దరఖాస్తు అందుకొను అఖరుతేదీలు ఈ క్రిందివిధముగా పొడిగించబడినవి.

నిర్ణీత రుసుము రు. 75—లు చెల్లించుటకు ఆఖరుతేది :		1, సెప్టెంబరు.
లేటుఫీజు రు. 5—లతో :	—	సెప్టెంబరు 2 నుండి 10 వరకు
లేటుఫీజు రు. 10—లతో	—	సెప్టెంబరు 11నుండి 30వరకు
లేటుఫీజు రు. 35—లతో	—	అక్టోబరు 1 నుండి 31 వరకు

అక్టోబరు 31 వ తేది తర్వాత దాఖలగు దరఖాస్తులు ఎట్టిపరిస్థితులలోనూ అంగీక రించబడవు. సదరు దరఖాస్తులు వెంటనే నిరాకరించబడి అందుపై ఎట్టి ఉత్తరప్రత్యుత్తర ములు జరుపబడవు.
ప్రతియొక్క పరీక్షకు 'ఫ్లడ్వన

గంటల పంచాంగం

శ్రీ వరాభవనామ సం. ఆషాఢ బ: పంచమి 1966 సం. జూలై 8 శుక్రవారం ఉ. సూర్యుడు 9.32 పూ.భా పూర్తి, వర్జ్యం: సా.12.21 మొదలు 2.9 వరకు.

1966 సం. జూలై 9 శనివారం ఉ. సూర్యుడు 11.36 పూ.భా 8.8, వర్జ్యం: సా. 6.33 మొదలు 8.41 వరకు.

ఆంధ్రపత్రిక

ఆయుశ్శోభనాని దయుసరించిన
ఆనుపల ఉత్రియము తవ సమరంబునకును దా
కొలుచుట సవి సేసుకునికి
కిరాయతము పెరిసి ధర్మవ్యయులకెల్లన్.
(సుభాషితము)

శ్రీ శోభకృత్ నామ సం. ఆషాఢ బ॥ పంచమి శుక్రవారం

దుర్భిక్ష ప్రాంతాల సమస్యలు

—:o:—

రాష్ట్రంలో దుర్భిక్ష ప్రాంతాల అభివృద్ధికి ఇప్పుడు నిజమైన కృషి ప్రారంభమైన దనవచ్చు. ఎందుచేత నంటే ఎప్పుడు కష్టంవస్తే అప్పుడు తాత్కాలికోపశమనమైన మార్గాలను అవలంభించడం, ఆ తరువాత ఆ పరిస్థితి సర్దుకొనగానే చేతులు కడుక్కోవడం జరుగుతూవచ్చింది. అంతేకాక ఎప్పుడో తాతలనాడు బ్రిటిష్‌వారి హయాములో విరచితమైన "ఫామిన్ కోడ్"ను పట్టి ఇంతవరకు ఈ దుర్భిక్ష నివారణ తాత్కాలిక కార్యక్రమాలు అమలుజరుగుతూ వస్తున్నాయి. ఇవి ఎందుకుగాని చాలవు. వానివలనఅసలుసమస్య పరిష్కారంకాదు పైగాఇప్పుడు ఈ అనావృష్టి అన్నది ఒక విచిత్ర పద్ధతిలో కొనసాగుతున్నది. దీర్ఘకాలం నిల్వ ఉంటున్నది. పూర్వపు అనావృష్టికి ఇప్పటి అనావృష్టి పద్ధతికితేడా ఉన్నదంటున్నారు. ఇందు నిమిత్తం అమెరికావంటి దేశాలలో పరిశోధనలు జరుగుతున్నాయి కారణం ఆ దేశాలలోకూడా ఈ అనావృష్టి బాధ అధికంగా తట స్థం అవుతున్నది.

కాబట్టి ఇప్పుడు ఈ అనావృష్టి వలన ఏర్పడుతున్న పరిస్థితి విషయంలో అసామాన్యంగా వ్యవహరించి లాభం లేదు. ఆ పరిస్థితిని సర్దుబాటు చెయ్యడానికి శాశ్వతమైన కృషియేగాకమరో సమీకృత ప్రయత్నం కూడా ఆరంభం కావలసి వుంది. ఇది ఆలోచించే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చుట్టు ప్రక్కల రాష్ట్రాల ముఖ్య మంత్రులను కూడా ఇటీవలఅరుపతిలో సమావేశ పరచి ఈ దుర్భిక్ష నివారణోపాయాలను గురించి ఆలోచనలు చేశారు. దుర్భిక్ష నివారణకు శాశ్వతమైన సదుపాయం అవసరం అని ఆ సమావేశంలో తీర్మానించారు. ఈ సమస్యను జాతీయ సమస్యగాకూడా పరిగణించాలని, అట్లా ఆ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నం ఆరంభం చెయ్యాలని తేల్చారు

ఈ కృషి నాలుగవ ప్రణాళిక నుంచే ప్రారంభం కావలసివుంది. ఎందుచేత నంటే ఇప్పటికే ఈ వ్యవహారంలో ఆలస్యం జరిగిపోయింది. ఇంకా ప్రాణమూలే పథంలో ఈ సమస్య తీవ్రం అవుతుందే గాని సర్దుబాటు కాదు. ఇప్పుడు రాష్ట్రంలోని ఆయా ప్రాంతాల నుంచి వస్తున్న వార్తలను బట్టి మాన్సూన్ అనావృష్టిబాధ ఇంకా కొనసాగుతున్నట్లే విదితం అవుతున్నది మొన్నటి అనావృష్టి వలన రాష్ట్రంలో ఎట్లా లేదన్నారు. రకోట్లు దాకా విలువ గల పంటలు నష్టమైనట్లు ముఖ్యమంత్రియే శాసనసభలో తెలియచేశారు ఇదిగాక రైతులు పెట్టిన ఖర్చులు ప్రభుత్వంఇచ్చిన రెమిషన్లు మొదలైనవి కూడా లెక్కి వేసుకుంటే ఈ నష్టం మొత్తం రు. 400 కోట్లు దాకా వచ్చినట్లు తేలుతుంది ఇదిఒక్క రాష్ట్రంలో సంగతి. ఇట్లా దెబ్బతిన్న రాష్ట్రాలు దేశంలోఇంకా ఉన్నాయి అందు వల్లనే అనావృష్టి వలన ఏర్పడేపరిస్థితి తిట్టుకొనడానికి, దుర్భిక్ష నివారణకుగాను కృషిచెయ్యడానికి శాశ్వతమైన ఎథకము, జాతీయమైన కృషి అత్యవసరం అవుతున్నాయి.

ఇటువంటివి అన్నీ దృష్టిలో పెట్టుకొనే ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇప్పుడు శాసనసభలలో ఇందుకు సంబంధించిన ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు దక్షిణ రాష్ట్రాలలో దుర్భిక్ష నివారణకుగాను సమగ్రమైన ప్రాంతీయ ఎథకం అవసరమని, దానిని నాల్గవ ప్రణాళికలోనే అమలు జరపాలని కేంద్రప్రభుత్వానికి, ప్రణాళికా సంఘానికి ఇందులో విజ్ఞప్తి చేశారు. ఇందుకు సంబంధించి జరగవలసిఉన్న కార్యక్రమ స్వరూపంకూడా ఈతీర్మానంలో దిగ్దర్శనంగాప్రదర్శింపబడివుంది. ఇందులో మెచ్చుకొనదగు విషయం ప్రధానమైనది ఒకటిఉంది ఒక్క ఆంధ్రప్రదేశ్‌ను గురించేగాక, తక్కిన రాష్ట్రాలలోని దుర్భిక్షప్రాంతాల ప్రస్తక్తి కూడా ఉంది. అనగా రాష్ట్రీయ దురభిమాన విరహితమైనసమిష్టి కృషి ఇప్పట అవసరం అన్న విషయం స్పష్టంగా గ్రహించబడింది. ఇది ముఖ్యమంత్రి యొక్క విశాలదృష్టికి, దురభిమాన రాహిత్యానికి చిహ్నం. ఇటువంటి కృషి వలన దేశం త్వరితగతిని అభివృద్ధిలోనికి లేవడానికి వీలు ఏర్పడుతుంది. ఇంతకాలంగా ఈఅనావృష్టి ప్రాంతాలు అనంతమైన కష్ట నష్టాలకు గురిఅవుతూ వస్తున్నాయి ఈ విషయాన్ని గురించి కేంద్ర ప్రభుత్వంగాని, ప్రణాళికా సంఘంగాని ఆలోచించ వలసిన పద్ధతులలో ఆలోచించలేదు ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కృషి వలన ఈసమస్య యొక్క తీవ్రత ఏమి, లక్షణం ఏమి సకల దేశానికి అవగతం అవడానికి ఆస్కారం ఏర్పడింది ఈ దుర్భిక్ష ప్రాంతాలను గురించి తాత్కాలిక కార్యక్రమాలనే ఆలోచన చేస్తున్నందు వల్ల వాటిల్లుతూ ఉన్న నష్టం మదింపునకు రాక అసలు విషయం ఏమిటో అది కనుమరుగై పోతున్నది పైగాకొన్ని కొన్ని కేంద్ర బృందాలుకూడా ఈవ్యవహారాన్ని ఏరాష్ట్రానికి సంబంధించిన దానిని ఆరాష్ట్రానికి సంబంధించిన వ్యవహారంగానే విచారణ చేస్తూఉన్నారు. ఇది ఉచితమైన ఆలోచన పద్ధతి కాదు ఏదిఉచితమైన ఆలోచనా పద్ధతో, అది తిరువతి తీర్మానాలలో, ఇప్పుడు ఆంధ్ర శాసన సభలో ముఖ్యమంత్రి ప్రతిపాదించిన తీర్మానంలో ప్రదర్శించబడినది కేంద్ర ప్రభుత్వం వారున్నూ, ప్రణాళికా సంఘం వారున్నూ ఈ విషయాన్ని శ్రద్ధగా ఆలోచించి, దేశంలో దుర్భిక్ష నివారణకు జాతీయ స్థాయిలో కృషికి అంకురార్పణ చేయవలసి ఉంది

కాశ్మీర్‌లో పరిస్థితులు-2

కాశ్మీరులోయ ప్రజలు తక్కిన భారత దేశ ప్రజలకు మధ్య సమైక్యత భావసంబంధాలను పెంపొందించడం అవసరం. ఇది కాశ్మీర్ రంగంలో బాగా కొట్టవచ్చినట్లు కనబడే అంశం. పదుల్దేశముకం రాజకీయవాదులు దేశ ఏకత్వాది విషయాలను గురించి మాట్లాడటం బాగానే వుంది. కాని, జన్యతాభావమును పెంపొందించేందుకు కాశ్మీర్ ప్రభుత్వంకాని, భారతప్రభుత్వాధికారులుగాని తగిన చర్యలు తీసుకోలేదు.

తక్కిన భారతదేశంతో కాశ్మీర్‌లోయకు సంబంధంలేకుండా పోయిందన్న రాజకీయ భ్రమలాన్ని కల్పించేయకు నేను ప్రయత్నించడంలేదు. అయితే భవిష్యత్‌లోకదృష్టాన్ని మాత్రమే కాశ్మీరీలు చారకాలము పర్వతప్రాంతాలలో వేరుగా ఏకాంతవాసము గడిపారు. కాశ్మీర్‌లోయ ప్రజలు—పిల్లలు, విద్యార్థులు, ప్రభుత్వాధికారులు, తదితరులు లోయదాటివచ్చి దేశంలోని యితర ప్రాంతాలలో జరుగుతున్న ప్రజ్వాండమైన కృషిని చూడగలిగేట్లు చేయడము అవసరము. ఇట్లా చేయడమువల్ల కాశ్మీరీప్రజలలో వేరుపాటుభావం కందాదివ్యక్తిలేకుండచేసారికి ప్రోత్సాహం లభిస్తుంది. 20 మంది విద్యార్థులు మాత్రమే హజరైన చిన్న ప్రాథమికపాఠశాల ఉపాధ్యాయునితో హాజరైనాడు. యువకుడు, దేశభక్తి పరాయణుడు అయిన ఉపాధ్యాయుడు, భారతమును దేశంలోని ఇతర ప్రాజెక్టులను గురించి తెలుసుకునేందుకు ఎంతో ఆసక్తిని, ఆతురతను కనబరచాడు. అయితే అందరు అలవికిగాని వేదవారైన యితర కాశ్మీరీలకుగాని వార్తాపత్రికలే గతి. వార్తాపత్రికలుగూడా వారికి లభించకపోవచ్చు, అందుపోవచ్చు. దేశంలోని ప్రాజెక్టులను గురించి తెలుసుకునేందుకు వారికి వేరే అవకాశముంది ? బాగా చదువుకున్న బుద్ధికుశలురైన కాశ్మీరీ యువకులు కూడా లోయదాటి రావడములేదు. పరిస్థితులు యిలా వుండవలసిందేనా ?

కాశ్మీర్ సివిల్‌సర్వీస్‌లో ఏదోఒకవిధమైన చలనమువుండాలి. అధికారులను యితరరాష్ట్రాలకు పంపాలి. అక్కడ వారు ఎక్కువ విషయాలను తెలుసుకొని, మంచి శిక్షణపొంది, సమర్థవంతులవడానికి అవకాశము వుంటుంది. అందువల్ల చివరకు ప్రయోజనం పొందేది రాష్ట్రప్రభుత్వమే.

కాశ్మీర్‌రంగానికి సంబంధించినంతవరకు లుచుభవజ్ఞుడైన ఒక రాజకీయ పరిశీలకుడు నా అభిప్రాయమును ధృవపరచాడు. ఆయన యిట్లా వ్యాఖ్యానించాడు : "కాశ్మీర్ ప్రజలలో సాధారణ ఆలోచనాపరులో వేరుపాటు దోరణిని ఛీల్చి, బొంబాయి, మద్రాసు ప్రజలు అర్థంచేసుకోలేకున్నారు. చారిత్రకకారణాలరీత్యా కాశ్మీరీ తాను యితరప్రజలకు భిన్నమైనవాడినే భావాన్ని పెంపొందించుకున్నాడు. అందుచేత యిలోపిక స్వతంత్రప్రపత్తి నివ్వాలని కాశ్మీరీ వ్యక్తిత్వాన్ని గుర్తించాలని కోరడం కాశ్మీరీ మొదలుపెడతాడు. ఫలితంగా రాజకీయవాదులు కాశ్మీరుకు స్వాతంత్ర్యము కావాలని, జనవాక్యసేకరణ జరపాలని గొంచేయడం జరుగుతున్నది.

జనవ్యాసేకరణ జరపాలనడం అచరణ సాధ్యంకాని విషయమని కాశ్మీరులో వివేకవంతులైనవారు ఏకాంత సంభాషణలలో ఒప్పుకుంటారు. అయితే వారిని బాధించేది ఒకటుంది. అదేమంటే భారతయూనియన్‌లో జమ్మూ—కాశ్మీర్ రాష్ట్రానికి స్వతంత్ర ప్రపత్తి, నత్యేక హోదా లేకుండా చేయాలని ఢిల్లీలోని కొన్నివర్గాలు పట్టుపట్టడమే. ఈ అభిప్రాయముతో ఏకీభవించకపోవచ్చు. అయితే తెలివితేటులకల కాశ్మీరీ చెప్పేది తప్పక వినవలసి వుంటుంది. జమ్మూ, కాశ్మీర్‌రాష్ట్రంయొక్క ప్రత్యేకతను రద్దుపరచడమంటే భారతదేశం నుండి కాశ్మీరు విడిపోవాలని కోరేవారిని బలపరచడమే కాగలదని కాశ్మీరీలు చెబుతున్నారు.

కాశ్మీర్‌ను భారత్‌లో పూర్తిగా కలిపివేయకపోతే విచ్ఛిన్నకరశక్తులకు సదా అవకాశముంటుందన్న వాదమువుంది. అయితే ఈ వాదము విషయమేమిటి ? చాలా తీవ్రమైనవి యీ సమస్యపై ప్రజలలో వివిధరకాల అభిప్రాయాలు గోచరిస్తాయి. ఢిల్లీ లేక పంజాబ్ నుండి వెళ్లి శ్రీనగర్ లేదా జమ్మూలలో స్థిరపడి వ్యాపారము చేస్తున్నవ్యక్తి కాశ్మీర్‌ను భారత్‌లో పూర్తిగా కలిపివేయాలన్న కోర్కెను దృఢంగా గట్టిగా బలపరుస్తాడు. కాశ్మీర్ విషయంలో భారతప్రభుత్వ విధానం బలహీనంగా వున్నదని విశ్వసిస్తున్నాడు.

పరస్పర విరుద్ధాభిప్రాయాల నుండి స్పష్టంగా ఒక విషయం తెలుస్తున్నది. అదేమంటే కాశ్మీరులో మరింత సుస్థిరత ఏర్పడాలని భారతప్రభుత్వ లక్ష్యాలను మరింత బాగా అవగాహన చేసుకోవాలని కేంద్రనాయకులు కోరుతున్నట్లయితే ప్రభుత్వవిధానం మరింత స్పష్టంగా వుండాలి.

కాశ్మీర్‌లోయలో ప్రముఖహోదాలో వున్న పలువురు వ్యక్తులు భారతప్రభుత్వము ఏమి చేసు అందోన్న విషయమై సందేహిస్తున్నారు. జమ్మూ—కాశ్మీరు భవిష్యత్‌పై భారతప్రభుత్వం ద్వంద్వాభిప్రాయాలను ప్రదర్శిస్తున్నదా అని ఆశ్చర్యపోతున్నారు. రాజధానిలో గందరగోళము శ్రీనగర్‌లో మరింత గందరగోళమును, అస్థిమితమును కల్పిస్తుందని వారు వ్యాఖ్యానిస్తున్నారు. విచారాన్ని వెల్లడిస్తున్నారు. కాశ్మీరీలతో సన్నిహితసంబంధాలను ఏర్పరచుకునేందుకు, అపోహలను తొలగించేందుకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి కాశ్మీర్‌ను సందర్శించాలనికూడా కొందరు సూచించారు. దీనికితోడు కాశ్మీర్ ప్రభుత్వంలోనే మరింతగా ఐకమత్యాన్ని పెంపొందించేందుకు కూడా మరోసారి ప్రయత్నించాలి. బక్షీదర్గముపారు, సాదిక్ వర్గముపారు చాలాకాలము తగాదా పడుతూ వచ్చారు.

సాదిక్ ప్రభుత్వంయొక్క నిజాయితీని, సద్భావాన్ని ఢిల్లీలోకాని, శ్రీనగర్‌లోకాని ఆక్షేపించేవారు సందేహించరు. ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ విద్యుక్తధర్మ నిర్వహణను గురించి, నత్పరిపాలనను తీసుకువచ్చేందుకు ఆయన చేస్తున్న కృషిని గురించి ఆయన ప్రత్యర్థులే చెబుతుండగా విన్నాను. అయితే ఒకటి చాలదని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. అధికార పార్టీలో వర్గాలనేవి లేకుండా పోవాలి. లేకపోతే కాశ్మీర్‌లోయ భవిష్యత్ అంధకారబంధురమే. త్వరలో ఐకమత్యాన్ని సాధించకపోతే వచ్చే జనరల్ ఎన్నికలలో పార్టీ చాలా ఒడుదుడుకులకు లోనవుతుంది.

శ్రీ ప్రకాశ్ చంద్ర

టెలికమ్యూనికేషన్ సౌకర్యాల విస్తరణ

నాల్గవ పంచవర్ష ప్రణాళికలో తంతితపాలాశాఖ కార్యక్రమం

న్యూఢిల్లీ, జులై 7 : తంతి, తపాలాశాఖవారు నాల్గవ పంచవర్ష ప్రణాళికా కాలంలో టెలికమ్యూనికేషన్ సౌకర్యాల విస్తరణ, లభ్యనీకీకరణ కార్యక్రమాలు అమలుజరిపేందుకు వేసిన రూ. 365 కోట్ల అంచనా, రూపాయి మారకం విలువ తగ్గింపుమూలంగా సుమారు 73 కోట్ల రూపాయలకు పెరిగింది.

ఈ మొత్తంతో ఆదనంగా 8 వేల కిలోమీటర్ల మైక్రోవేవ్ లింకులు, 8500 కిలోమీటర్ల కేబుల్ లింకులు, 25 వేల లైనులతో ఆటోమాటిక్ ఎక్స్చేంజీలు ఏర్పాటు చేయాలని తపాలాశాఖవారు భావిస్తున్నారు. రైల్వే విద్యుత్ కేబుళ్ల సౌకర్యం మరి 2600 కిలోమీటర్లకు విస్తరింప జేస్తారు. టెలెక్స్ సర్వీస్‌ను మరి 13,500 లైనులకు విస్తరింపజేస్తారు.

నాల్గవ పంచవర్ష ప్రణాళికలో కొత్తగా 6.5 లక్షల టెలిఫోన్ కనెక్షన్లు ఇవ్వాలని భావిస్తున్నారు. గత 5 ఏళ్లలోను కొత్తగా 4 లక్షల టెలిఫోన్లు ఏర్పాటు చేశారు. కొత్త టెలిఫోన్‌కోసం ఇప్పుడు 4 లక్షల దరఖాస్తులు వున్నాయి. అవిరళకృషి జరుపుతున్నప్పటికీ, ప్రజల కోర్కెను తీర్చలేమోనని శాఖవారు ఆందోళన చెందుతున్నారు. టెలెక్స్ సౌకర్యాల విస్తరణలో కూడా లక్ష్యంను అధిగమించారు.

మూడవ ప్రణాళికా కాలంలో 4762 కిలోమీటర్ల ప్రాంతానికి కోక్సియల్స్ కేబుల్స్ ఏర్పాటు చేశారు.

రైల్వే విద్యుత్ కేబుల్స్ 2665 కిలోమీటర్ల ప్రాంతానికి విస్తరింపజేశారు. టెలెక్స్ లైనులు 2500 వేశారు.

హిందూస్థాన్ టెలిప్రింటర్ లిమిటెడ్ వారు ఇప్పటికే 2500 టెలిప్రింటర్‌లు తయారుచేశారు. ఈ సంస్థ వారుకొద్దిసంవత్సరాల్లో సాలుకు 8500 టెలిప్రింటర్‌లు ఉత్పత్తి చేస్తారు.

కేరళ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ

నందా ప్రకటన

ఎర్నాకులం, జులై 6 : గతజనవరిలో జరిగిన కేరళబంద్ ఆందోళన సందర్భంగా తలస్థించిన సంఘటనలకు సంబంధించి విద్యార్థులపై పెట్టిన కేసులు కొనసాగింపవద్దని కేరళ ప్రభుత్వానికి తాము సలహా ఇచ్చామని దేశీయాంగమంత్రి శ్రీ జి. ఎల్. నందా నేటిరాత్రి ఇక్కడ పత్రికా విలేకరులకుచెప్పారు.

ఈ సందర్భంలో కొన్ని సంఘటనలకు సంబంధించి పోలీసులు అత్యాచారాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై ఉత్తర్వు చేసిన విచారణలను కూడా కొనసాగించటం జరగదని అయన తెల్పారు.

రాష్ట్రప్రభుత్వం పార్లమెంటరీ సలహా సంఘానికి ఈ వద్దతిలోనే సిఫార్సులు చేసిందనీ, అన్నివిషయాలు పరిశీలించినమీదట తాము ఆ సిఫార్సులను ఆమోదించి, రాష్ట్ర ప్రభుత్వానికి తదనుగుణమైన సలహా ఇచ్చామనీ దేశీయాంగమంత్రి చెప్పారు.

విద్యార్థులపై కేసులు కొనసాగించటంవల్ల గాని, పోలీసుల దురాచారాలనుగూర్చి విచారణ జరిపించటంవల్లగాని ఎట్టిప్రయోజనం ఉండదని భావించినట్లు శ్రీ నందా తెల్పారు.

లేఖలు

లెవీ ఉత్పత్తి రద్దుచేయాలి

అయ్యా!

పశ్చిమగోదావరి జిల్లాకలెక్టరుగారు ఆ జిల్లాలోని చెల్లరు మిల్లులో స్వంత వాడకానికి మరబట్టియకొనే ధాన్యానికి లెవీ యివ్వనవసరంలేదని 29—6—66 ఆంధ్ర పత్రికలో ప్రకటించారు. ఏలూరు, దాని చుట్టుప్రక్కల గ్రామాల్లోని సుమారు 50 మిల్లులవారు లోగడ ప్రభుత్వంవారి లెవీ ఆర్డరుకు నిరసనగా నెంలోజులుపైగా మిల్లులను మూసివేయటం ఆ ప్రాంతంలోని రైతులు ఆ లెవీ ఉత్పత్తిలోని సాధకబాధకాలూ, లవసలవలూ కలెక్టరుగారికి విన్నవించటం, అందుమీదట వారు ప్రభుత్వంవారికి వ్రాయటం, దానిపై వివారణ జరగటం వరకూ వచ్చింది. రైతులు తమ తిండిగింజలు తిరగలిమిల్లులో ఆడించుకోరాదు, ఎంతో దిగుబడి తక్కువవచ్చే పల్లరు మిల్లులోనే ఆడించుకోవాలటం ఏవిధంగా చూచినా సబబుగాలేదని కలెక్టరుగారు ప్రభుత్వంవారికి వాస్తవ విషయాన్ని నివేదించి వుండవచ్చును. అందుమీదట తిరగలిమిల్లులో ఆడించుకోవటానికి రైతులకు అవకాశం కలిగించవలసిందని ప్రభుత్వంవారు తమ ఉత్తర్వును సడలించుకొని వుండవచ్చును. దానిపై కలెక్టరు ఆ జిల్లా రైతులకు సిఫారసు కలిగిస్తూ ప్రకటన చేయటం జరిగినది. బాగానేవుంది యింతవరకు.

ఈ ప్రశ్న అన్నిజిల్లాలకూ వర్తిస్తుంది. రైతువారీ భాన్యం అద్దెకు వర్కుజేయు అన్ని చెల్లరుమిల్లులకూ సంబంధించినదే. మొత్తం అన్నిజిల్లాలలోనూ సుమారు రెండువేల మిల్లులు ఇలాంటివి వున్నవి. అలువప్పుడు తమ లెవీఉత్పత్తి సబబైనది కాదని అనుభవంలో బుజువైనప్పుడు, దానిమీద దేశంలో ఎంతో అలజడి జరుగుతూ వున్నప్పుడు యావదాంధ్రప్రదేశ్‌లోనూ ఆ ఉత్పత్తిని రద్దు వరకన ఒక్క పశ్చిమగోదావరిజిల్లా కలెక్టరుగారికే ఆ అధికారం కలుగజేయటమెందుకు ?

ఆ జిల్లాలో మాదిరిగా మిగతా జిల్లాల్లోకూడా నిరసనలూ, వూరేగింపులూ, సత్యాగ్రహాలూ, మిల్లుల మూయటాలూ, అందుమీదట రైతులు కలెక్టర్ల ఆఫీసులమీద ముసురుకోవటాలూ లేవనా ? పొరపాటు ఎవరికైనా వుంటుంది. పొరపాటని తెలిసినాక సర్దుకోవటం ఎవరికైనా సరవత్వం అనిపించుకొంటుంది. ప్రభుత్వానికైనా అంతే!

అలాగాక ప్రతిజిల్లాలోనూ అల్లర్లు సాగిలేగాని దానిలో సవరణ జేయటం వుండదూ అంటే అంతకంటే అనాలోచితమైనచర్య మరొకటుండబోదు. ఇటువంటి అసందర్భపు ఉత్తర్వువల్ల ప్రభుత్వ ప్రతిష్ఠ, పటుత్వం దెబ్బతినిపోతుంది. అన్నిజిల్లాలలోని మిల్లులు అన్నీకూడా పడుతూనే వున్నాయి. ఆ యా జిల్లాల అధికారులు చూస్తూ వూరుకున్నారే గాని ఏమీ వర్యతీసుకోవటంలేదు.

కాబట్టి వెంటనే ప్రభుత్వం తమ ఉత్తర్వును సర్వతా ఉపసంహరించుకొని విజ్ఞతను ప్రదర్శించుకొంటుందని ఆశించవచ్చునా ? ఒకే స్వభావంగల ఉత్తర్వును ఒక్కజిల్లాలో ఉపసంహరించుకొని మిగతాచోట్ల ఉంచటం—అదయినా అచరణలో లేదనుకోండి— ప్రజల సమస్యల్ని ఏమీ పట్టించుకోవట్లనైనా అనుకోవాలి, లేక తమ మొండివైఖరిని ప్రదర్శించుకొని ఇంకా ప్రతిష్టను గోల్పోవటమైన ఏ జరిగితీరుతుంది. ఆ పరిణామం ఎవరూ ఆశించదగింది కాదు.

(తెనాలి) తుమ్మల గోపాలకృష్ణయ్య
అధ్యక్షుడు,
ఆంధ్రప్రదేశ్ హైర్‌పర్చింగ్ రైస్‌మిల్డర్స్ అసోసియేషన్.

విద్యుచ్ఛక్తి సప్లయిలో తారతమ్యాలు

అయ్యా!

విద్యుచ్ఛక్తి సప్లయిలో పట్టణాలకు ప్రాముఖ్యమిస్తూ, పల్లెలకు లోటంతా విద్యుత్ సరఫరా అవుపజేయుట వ్యాయమవాడు. పట్టణములలోని సినిమాలు రాత్రిళ్ళు బాగుండా నుగలంతా పడుపుకోవుటకు విద్యుత్ సప్లయి ధారాళముగా జరుగుచున్నది. కాని వ్యవసాయ అవసరాలకు, కడకు ఇండ్లలో దీపములు వెలిగించుకోవటమునకుకూడ పల్లెలకు విద్యుత్ సప్లయిలేదు. ఇలా విపక్షతతో విద్యుత్ సరఫరా కొనసాగుటకు బాధ్యులెవరో తెలియుట లేదు.

పల్లెలకు విద్యుత్‌కోత పలుమార్లు వస్తూనే వుంటుంది. విద్యుత్ సరఫరా అవుజేస్తూ, ఏ ఏ వేళలో సప్లయివుంటుందో స్పష్టముగా చెప్పితే, ఆ ప్రకారము అవసరాలను సర్దుకొని పడుకోవచ్చును. అలా కాకుండా పల్లెలలో ఏ వేళలో సరఫరా యుంటుందో ఏ ఏ వేళలో వుండదో తెలియక నానా అవస్థలకు ప్రజలు గురియగుచున్నారు.

(తెనాలి) కె. లోకయ్య.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, జులై 7 : కె. జయప్రకాశ్‌రావు అండ్ కంపెనీ ఉస్మాన్‌గంజ్ హైదరాబాద్.

1. తెల్ల జొన్నలు	
2. పసుపు జొన్నలు	
3. పచ్చ జొన్నలు	
4. పసుపు	100—123
5. కందులు	85—91
6. ఎర్రకందులు (విన్నవి)	75—80
7. పెసలు	98—102
8. మినుములు	95—103
9. లంకలు	
10. శనగలు	140—144
11. ఉలవలు	73—75
12. బెల్లము	60—75
13. మిర్చి	445—525
14. చింతపండు	125—165
15. ఉల్లిగడ్డ	25—37
16. గోధుమలు	140—150
17. ఎర్ర గోధుమలు	120—122
18. మక్క గోధుమలు	120—125
19. కుసువలు	120—128
20. నువ్వులు	230—240
21. ఇరాకి పలకు చిన్నది.	173—189
22. ఇరాకిపలకు పెద్దది	240—245
23. ఆముదాలు	130—136
24. వత్తి గింజలు	78—82
25. వంటనూనె	46.50
26. పెద్ద కందిపప్పు	114—117
27. చిన్న కంది పప్పు	105—108
28. మినుప్పప్పు	127—130
29. పెసరపప్పు	133—135
30. శనగపప్పు	
31. సిరిశనగపప్పు	126—127
32. లంకపప్పు	
33. ధనియాలు	250—270
34. ఇరాతికాయ	140—155

వెండి మార్కెట్

హైదరాబాద్, జులై 7: ముద్రాల రామ్‌పులుగారి చంద్రయ్య, వెండి బంగారం, సరుకులు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాద్, ఫోన్ నెంబరు 43080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 337—00
2. వెండి 10 గ్రాములు రు. 3—45

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, జులై 7 :

వెండి కిలోగ్రాం	రు. 354—00
వెండి చిల్లరధర 10 గ్రాములకు	రు 3—60

బంగారం (14 కారెట్లు)

10 గ్రాములు	రు 87.50
1 గ్రాము	రు 9.60

పేరుశెనగ కాయలు

80 కిలోగ్రాములు	రు. 171—00

ముదం

100 కిలోగ్రాములు తిరువత్తూరు	రు. 335—00

కొబ్బరినూనె

క్వింట్ ఎం. ఎస్.	రు. 77—00
ఆరోవ	రు. 76—00
రాజా	రు. 76—00

పేరుశెనగపిండి

72 కిలో బస్తా	రు. 47—50

సభలు-సమావేశాలు

అవతార్ మెహర్‌బాబా వారి 41 : పవున వార్షికోత్సవం విజయవాడలో "మెహర్ ఎపోడ్"లో 9 వ తేదీ సాయంత్రం 6—30 గంటలకు జరుగుతుంది. శ్రీ ప్రభాకర లక్ష్మీనారాయణశర్మ ప్రసంగిస్తారు.

** దినఫలం **

నూతన వ్యవహారాలకు: జూలై 8 శుక్రవారం—ఉదయం గం. 9.32 వరకు తిథి మంచిది. తరువాత మంచిది—కాదు. నక్షత్రం మంచిది కాదు. 9 శనివారం మధ్యాహ్నం గం. 11.56 వరకు తిథి మంచిది కాదు. తరువాత మంచిది. ఉదయం గం. 8.8 వరకు నక్షత్రం మంచిది కాదు. తరువాత మంచిది.

ప్రయాణాలకు: జూలై 8 శుక్రవారం—ఉదయం గం. 9.32 వరకు తిథి మంచిది. తరువాత మంచిది కాదు. నక్షత్రం మంచిది కాదు. (ధ్వాంక్షయోగం మంచిది కాదు) 9 శనివారం—మధ్యాహ్నం గం. 11.56 వరకు తిథి మంచిది కాదు. తరువాత మంచిది. ఉదయం గం 8.8 వరకు నక్షత్రం మంచిది కాదు. (కాలదండయోగం సామాన్యం) తరువాత సామాన్యం. (ధూమ్రయోగం మంచిది కాదు.)
(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించగలను.)

జన్మదినఫలం: జూలై 8—వృత్తి వ్యాపారాల్లో ఆదాయవ్యయాలు రెండూ కూడా పెరుగుతాయి. సంవత్సరాంతంలో మీ లాభాలు పన్నులు పోనచ్చును. డబ్బు యిచ్చిపుచ్చుకోవడాల్లో చికాకులు రావచ్చును. ఉద్యోగంలో అధికారులు మీమీదట అనుకూలంగానే ఉంటారు. కాని సాటివారితో జేదాభిప్రాయాలు రావచ్చును. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. బంధువుల వ్యవహారాల్లో కొత్త సమస్యలు తలయెత్తుతాయి. విద్యార్థులు శ్రమమీద కృతార్థులు కావచ్చును.

8-7-1966 శుక్రవారం

(శక సం. 1888 ఆషాఢమాసం 17)

మేషం

వృత్తివ్యాపారాల్లో మీరు చేయవలసిన ముఖ్యమైన పనులు యీరోజు పూర్తిచేయడంచాలి. సాహసముతోకూడిన వ్యవహారాలు కొంతవరకు లాభించగలవు. నూతనవిషయాలను తెల్సుకొంటారు. విలువపస్తువులు కొంటారు. అశ్వినీ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృషభం

అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరుతాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్పుకొంటారు. కోర్టు వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది. కృత్తికా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మిథునం

ఇప్పుడు మీరు జరిపే వ్యవహారాలవల్ల కేవలం తాత్కాలికమైన లాభమే కాకుండా ముముందు కూడాతగినవిధంగా ఉపయోగం ఉంటుంది. ప్రయాణాల్లో శ్రమకు గురికాగలరు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. పునర్వసూ నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

కర్కాటకం

ఈ దినం కూడా బాగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో కొత్త వారి పోటీని ఎదుర్కోవలసివస్తుంది. ఉద్యోగంలో యెవరికీ విశేషంగా నమ్మి వ్యవహరించడం మంచిదికాదు. ఆశ్లేషా నక్షత్ర జాతకులకుమాత్రం కొంచెం బాగా ఉంటుంది.

సింహం

పూర్తిగా నెరవేరేటనకు యే వ్యవహారాన్ని నమ్మడానికి లవకాశం లేదు. ఆర్థిక వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. కుటుంబ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరుతాయి. మఘానక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చా

** చలనచిత్ర వార్తలు **

కృష్ణసాయి ఫిలిమ్స్

తమిళ దేవుడంతటా విజయవంతంగా నడిచిన "వెంబిల్ ఒర్ ఆలయం" చిత్రాన్ని కృష్ణసాయి ఫిలిమ్సువారు తెలుగులో పునర్నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని హైదరాబాద్‌లోని శ్రీ సారథి స్టుడియోస్‌లో గత నెల 28 న ప్రారంభించారు.

ప్రారంభం ఉదయం పదిన్నర గంటలకు జరిగింది. నిర్మాత శ్రీ యర్రా అప్పారావు యీ చిత్రంలో నటిస్తున్న నటీనటులకు, సాంకేతిక నిపుణులకు పూలమాలలు వేసి సత్కరించారు. మేడమ్ శ్రీమతి సరోజిని పుల్లారెడ్డి కృష్ణసాయి ఫిలిమ్స్ ఎంబ్లమును ఆవిష్కరించారు. సమాచార ప్రచారశాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి, కెమెరా స్విచ్ ఆన్ చేయగా ఆంధ్రఫిలింఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు శ్రీ పి. చంద్రశేఖరరావు క్లాప్ చేశారు.

నాగేశ్వరరావు, జగ్గయ్య, రేలంగి, చలం, నాగభూషణం, సావిత్రి, గిరిజ, శారద, శాంతకుమారి నిర్మల, జేబిశాంతికళ యీ చిత్రంలో ముఖ్య భూమికలు పోషిస్తున్నారు. సంభాషణలు గీతాలు: ఆచార్య ఆత్రేయ, సంగీతం: ఎం. ఎస్. విశ్వనాథం. కళ: గంగా, కెమేరా: బాలకృష్ణ, ఎడిటింగ్: ఎన్. ఎం. శంకర్, కళ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: సి. వి. శ్రీధర్. నిర్మాత: యర్రా అప్పారావు. మొత్తం ముప్పయి రోజుల్లో పూర్తి కానున్న యీ చిత్రం ఆంధ్రలో శ్రీ ఫిలిమ్స్‌ద్వారా విడుదల అవుతుంది.

ఏకవీర

నిర్మాత శ్రీ డి. యల్. కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారి నవల "ఏకవీర" ను చలన చిత్రంగా రూపొందించే యత్నంలో ఉన్నారు. ఇందులో "రామారావు, నాగేశ్వరరావు లు యిద్దరూ కలసి నటిస్తే బావుంటుంది. నటించమని కోరాను. ఇద్దరికీ సమమయిన పాత్రలు ఉన్నవి" అని డి. యల్. అన్నారు. ఈ చిత్రానికి ప్రసిద్ధ నవలా రచయిత్రి శ్రీమతి లత సంభాషణలు సమకూర్చుతున్నారు.

కన్నెమనసులు

బాబూ మూవీస్ వారి "కన్నె మనసులు" చిత్రం శ్రీ ఫిలిమ్స్ ద్వారా ఈ నెలలో ఆంధ్ర అంతటవిడుదలకానున్నది. గుమ్మడి, రామ్మోహన్ కృష్ణ, వెంకటేశ్వరరావు, కె. వి. చలం, సారథి, సుకన్య, సంధ్యారాణి, పుష్పకుమారి, సూర్యకాంతం మొదలయిన వారు నటించారు. కథ: ముళ్లపూడి వెంకటరమణ, సంభాషణలు: యస్. ఆర్. నంది, సంగీతం: కె. వి. మహాదేవన్. కెమెరా: పి. యల్. రాయ్, దర్శకత్వం ఆదుర్తి సుబ్బారావు, నిర్మాత: సి. సుందరం.

'కన్నెమనసులు'లో రామమోహన్ సంధ్యారాణి

అర్ధరాత్రి

హైదరాబాద్ మూవీస్‌వారు నిర్మిస్తున్న "అర్ధరాత్రి" చిత్రం చాలాభాగం పూర్తి అయింది. జగ్గయ్య, రమణారెడ్డి, చదలవాడ, ప్రసాద్, సీతారాం, అప్సారావులతోపాటు నలుగురు కొత్త అమ్మాయిలు యీ చిత్రం ద్వారా ప్రేక్షకులకు పరిచయం కాబోతున్నారు. వారిలో భారతి కొత్తనటి అనే కథానాయకిగా నటిస్తున్నది. కథ, సంభాషణలు ఆరుద్ర పాటలు: కోసరాజు, ఆరుద్ర, దాశరథి దర్శకత్వం పి. సాంబశివరావు, నిర్మాత పి. గంగాధరరావు సంగీతం: వేణు.

శ్రీ రామా ఆర్ట్స్

శ్రీ రామా ఆర్ట్స్ బేనర్ మీద హాస్య నటుడు జి. వి. రామచంద్రరావు, యస్. టి. రామారావు, పద్మనాభం, గార్లతో ఒక సాంఘిక చిత్రం నిర్మించనున్నారు. కథ: రాజశ్రీ, సంగీతం: కోదండపాణి, నృత్యాలు: కె. యస్. రెడ్డి, కళ: వి. వి. రాజేంద్రకుమార్ బి. ఏ. కె. కాపేశ్వరరావు, సి. పుల్లయ్య వేదాంతం రాఘవయ్య, సి. యస్. రావు, శ్రీరాములునాయుడు ప్రభృతులు వద్ద సహాయ దర్శకునిగా పనిచేసి విశేషమయిన అనుభవం గడించిన యువకుడు శ్రీ జి. వి. ఆర్. శేషగిరిరావు యీ చిత్రానికి దర్శకత్వం వహిస్తారు.

'అమ్రపాలి' (హిందీ) చిత్రంలో వైజయంతిమాల

హిందీ చిత్రవార్తలు

నేతాజీ సుభాష్‌చంద్రబోస్

ఆదర్శలోకవారు: అభిభట్టాచార్య, జయశ్రీ, బిపిన్‌గుప్త, ఉల్లాస్, నిరంజన్‌శర్మ, ఎన్. ఆర్. మథోల్కర్, శిలాభిశ్రా మున్నగు వారితో శ్రీ హేమన్‌గుప్త దర్శకత్వంలో నిర్మించిన హిందీ చిత్రం 'నేతాజీసుభాష్‌చంద్రబోస్' శంకర్ పిక్చర్స్‌వారిద్వారా ఆంధ్రలో విడుదల కానున్నది. ఈ చిత్రానికి సలిల్ చౌధురి సంగీతదర్శకుడు.

ఫైస్లా

జగర్ ప్రొడక్షన్స్ పేరిట దర్శక నిర్మాత జగర్ కిశోర్ తాను స్వయంగా నటిస్తూ షక్‌ముక్తార్, ఎల్. విజయలక్ష్మి, జగ్‌దీష్, సులోచన చేటర్జీ, నిరంజన్‌శర్మ, సాదిక్, హెలెన్ మున్నగువారితో నిర్మించిన హిందీచిత్రం 'ఫైస్లా' ఆంధ్ర ప్రదేశ్‌లో రామకృష్ణ ఫిలింస్‌వారు విడుదల చేయనున్నారు. సంగీతం ఉషాఖన్నా.

బహదూర్ డాకూ

ఇందిర, దారాసింగ్ నాయికా నాయకుల స్క్రీన్ ఎంటర్‌టైనర్స్ వారు జగర్ కిశోర్ దర్శకత్వంలో నిర్మించిన హిందీచిత్రం బహదూర్ డకూ. 'హరిమల్లిక్' మాటలు పాటలు వ్రాశారు. ఎస్. దత్తా సంగీతం సమకూర్చారు.

'అమన్'లో సైరాబాను, రాజేంద్రకుమార్

ప్రేమకానుక

కిసాన్ ఫిలిమ్స్ వారు "నీలవానం" తమిళ చిత్రాన్ని తెలుగులోకి అనువదిస్తున్నారు. దేవిక, రాజశ్రీ, శివాజీ గణేశన్, ఎం. ఆర్. రాధ, నాగేష్ ప్రభృతులు నటించారు. రచన: అనిసెట్టి, సంగీతం: ఎం. ఎస్. విశ్వనాథం, టి. వి. రాజు.

ముహబ్బత్ ఇస్తోకహతేహైం

అబ్దార్ మీర్జా ప్రొడక్షన్స్‌వారు నిర్మించిన 'మొహబ్బత్ ఇస్కో కహతేహైం' చిత్రంలో శశికపూర్ నందాలు నాయికా నాయకులు. శిలాభిట్టీస్, సుజన్ పూరి, రజనీష్, హెలెన్, అన్వర్ హుస్సేన్, రమేష్‌దేవ్ ప్రభృతులు కూడా నటించిన ఈ చిత్రానికి రచన, దర్శకత్వం, అక్తార్ మీర్జా యేవేశారు.

సాజ్ ఔర్ ఆవాజ్

సైరాబాను, జాయ్‌ముఖర్జీలు నాయికా నాయకులుగా ఎస్. ఎస్. బి. ఫిలిమ్స్ వారు ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించిన హిందీ చిత్రం సాజ్ ఔర్ ఆవాజ్‌లో సైరాబాను ద్విపాత్రాభినయం చేసింది. కన్హయాలాల్ సిద్దూ, నిరంజన్‌శర్మ, శిలాభిశ్రా, కుమారి పద్మ మున్నగువారుకూడా ఈచిత్రంలో నటించారు. నౌషాద్ కమ్మని సంగీతం. సుబోధ్ ముఖర్జీ డైరెక్టు చేసినఈచిత్రానికిరామకృష్ణ ఫిలిమ్స్‌వారు ఆంధ్రలో పంపిణీదారులు.

దేశద్రిమ్మరి

యున్నైటెడ్ మూవీ ఆర్ట్స్‌వారు జైరాజ్, మీనాక్షి, నిషి, జీవన్, మధుమతి, పద్మరాణి మున్నగువారితో ధర్మకుమార్ దర్శకత్వాన నిర్మించిన 'దేశద్రిమ్మరి' (సర్పంచ్) హిందీ చిత్రాన్ని ఆంధ్రలో చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా జాబ్మిన్‌వారు విడుదల చేయనున్నారు. కథ నటుడు జైరాజ్ వ్రాశాడు. పాసీంతా మాటలు వ్రాశారు.

'శ్రీకృష్ణ తులాభారం'లో విజయశ్రీ

శ్రీకృష్ణతులాభారం

నారదుడు వస్తూ వస్తూ దేవలోకం నుంచి ఒక పారిజాత పుష్పం తెచ్చి రుక్మిణి ఇంటనున్న శ్రీ కృష్ణునికి యిచ్చాడు. ఇది తమ కత్యంత ప్రియపత్నికివ్వమని చెబుతాడు. కృష్ణుడు ఆ పుష్పాన్ని అందుకొని చెంతనున్న రుక్మిణికిచ్చాడు. యివ్వడమయితే యిచ్చాడు కాని ఆయన మనసులో సందేహం ఉదయించింది. ఈ విషయం సత్యభామకు తెలిస్తే.... తెలిస్తే యింకేమయినాఉన్నదా? ఆందోళనతో నిండిన మనసుతో సత్యభామ గృహానికి బయలు దేరాడు. ఎంట వసంతకుడు వస్తున్నాడు. "ఆగవయ్యా కృష్ణయ్యా! కొంచెం ఆగవయ్యా నీ తొందరేగానీ యింత జరిగాక ఆ సత్యభామా దేవి గడపలో కాలు పెట్టనిస్తుందనే! అయ్యగారి భరతం పట్టకపోతే చూడమని ఆ తంపులమారి సలినినెత్తిమీద మోట్టి మరీ చెప్పి పోయింది" అంటూ ఆగి, మందిర సింహద్వారవద్ద కావలా కాస్తున్న సలినినిచూసి "అది గోచూడు! లంఝిలాగ తలవాకిట ఎలా నిలుచుందో? రాక్షసి..క్ష సి..సి!" అన్నాడు కసిగా వసంతకుడు.

కృష్ణుడు చూసి గటుక్కుమన్నాడు "అవును వయస్యా! ఏదో ఉపాయం ఆలోచించు. సత్యను చూడకుండ నేనొక్క క్షణం ఉండలేను." అన్నాడు కృష్ణుడు దిగులుపడుతూ. "బాగు బాగు! ఒక్క ముష్టిఘాతంతో దానిని చావ మొత్తి దూదిపింజలా పూదెయ్యడానికి నేనేం హనుమంతుణ్ణటయ్యా! నా వంటివాళ్లకు వెయ్యిమందికి సమాధానం చెబుతుంది. అయినా యింతమంది కాంతలుండగా ఆ సత్యభామ దేవిని చూడకపోతే ఏమయ్యా" అడిగాడు.

కృష్ణుడిలో చిలిపితనం ప్రవేశించింది. వసంతుని ముక్కు పట్టుకున్నాడు. "అయ్యో నుక్కు! ముక్కు!!" అంటూ అరిచాడు అతను "ఇంతశరీరముండగా ముక్కుతేకపోతేఏమయ్యా! ఇదుగో.. నాకూ సత్యభామలేకపోతే అంతే" తెలియజెప్పి పట్టువదిలాడు కృష్ణుడు. తన ముక్కునోసారి పరీక్షించుకుని "వూడిపోయిం దనుకున్నా.ఉందిలే" అంటూ వెళ్లి అన్నీ వనిని) వూదిపారేస్తాను. నువ్విక్కడే ఉండు. అంటూ కదిలాడు వసంతకుడు.

సురేష్ ప్రొడక్షన్స్‌వారు నిర్మిస్తున్న "శ్రీ కృష్ణ తులాభారం" చిత్రంలోని దీ సన్నివేశం. కృష్ణుడుగా యస్. టి. రామారావు, వసంతకునిగా పద్మనాభం పాల్గొన్నారు. నిర్మాత: డి. రామానాయుడు. ఆంధ్రలో ఇది విజయా పిక్చర్సువారి ద్వారా విడుదల అవుతుంది.

దైవశాసనం

ఉషాసిలింస్‌వారు సమర్పించు 'దైవశాసనం' చిత్రమును యీ నెల 22 వ తేదీన విడుదల చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. దేవిక, బి. సరోజాదేవి, పద్మశ్రీ శివాజీగణేశన్, కే. శే. కన్నాంబ మొదలగువారు నటించిన ఈ చిత్రానికి దర్శకుడు శ్రీ ఎ. పి. నాగరాజన్. సంగీతం పామర్తి.

• • •

బెర్లిన్ చిత్రోత్సవానికి అర్హతకు అహ్వానం అందింది. మహమ్మద్, శంకర్‌కైలాసన్ హన్సర్‌కపూర్‌లు కూడా యీ బృందంతో వెళ్తున్నారు.

నటి విజయనిర్మల

తెరమీదనుంచి తిరిగి 'గోదా' లోనికి!

ప్రఖ్యాత పస్తారు దారాసింగ్ అంత కన్న ప్రఖ్యాత స్టంట్ సినిమాహీరో అయ్యాడు. చాలాచిత్రాలలోపని చేస్తున్నాడు.

కాని కుస్తీలమీదకు అతని మనసు మళ్లింది, అభ్యాసం కోసం చాలినంత సమయం కావాలి. నటన నుంచి విరమించు కుందామను కుంటున్నాడు. 1968 లో తిరిగి గోదాలో ఛాలెంజ్ చేయాలని దారాసింగ్ ఉద్దేశం. అతను ప్రస్తుతం 8 రంగులచిత్రాలలోను 8 తెలుపు నలుపు చిత్రాలలోను నటిస్తున్నాడు. అతని కుమారుడు సినిమాలో అడుగుపెట్టినసంగతి పాఠకులకు విదితమే.

అవీ యివీ అన్నీ

పాకిస్తాన్ కుభారతీయచిత్రాలు

ఆ మధ్య పాకిస్తాన్‌లో జర్మన్‌లో ఆఫ్రో ఆశియన్ చిత్రోత్సవంజరిగింది. అటుతరువాత తిరిగి పాకిస్తాన్ భారతీయచిత్రాల విడుదల విషయంలో కొరత పెనులబాటును కల్పించారు. పరు తిరిగి భారతీయ చిత్రాలను దిగుమతి చేసుకునేందుకు సుముఖంగా వున్నారని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తోంది.

చాలామంది పాకిస్తాన్ డిస్ట్రిబ్యూటరులు భారతదేశంలోని పంపిణీదారులతో అప్పుడే బేరసారాలు మొదలు పెట్టారు కూడా.

గత సంవత్సరం భారత పాకిస్తాన్ సారాంశం సందిగ్ధంగా తుటుంబ చిత్రాలను హేపడ మున్నది నిలిపివేయబడ్డది.

మన చిత్రాలను ఎగుమతి చేయడంలో గల సమస్యలు

మన చిత్రాల ఎగుమతి మిగతా వాటి అన్నింటిలాగే అనేక సమస్యలను ఎదుర్కొంటున్నది. భారతచిత్ర వ్యాపారాన్ని ఎదుర్కొంటున్న యీ సమస్యలు ఏమిటో? వీటికి ఏమి చేయాలో అనే విషయాలను చర్చించేటందుకు భారతీయ ఫిలిం సంపిణిదారులు యీ నెలలో బొంబాయిలో సమావేశమవుతున్నారు.

ముఖ్యంగా మన అంతర్జాతీయ ప్రదర్శనలలో పాల్గొనే తీరుఅధ్వాన్నంగా వుందిట. జ్యూరీలో సభ్యులకు మన చిత్రాలలోనమూనాలు సాటలు, నిత్య నియమమయిన వివరించే కరపత్రాలు సరిగ్గా పంచడం లేదట. ఈ కారణంచేతనే కొన్ని చిత్రాలు జ్యూరీదాకా కూడా పోకుండానే తిరస్కరింపబడుతున్నాయట!

మమత నేపాల్ యాత్ర

బెంగాలీ నవల ఉత్తర ఫల్గుణి ఆధారంగా హిందీలో తీసిన మమత చిత్రం, నేపాల్ ఆఫ్‌విస్టాలలో ప్రదర్శన నిమిత్తం పంపబడుతున్నది. ది యిండియన్ మోషన్‌పిక్చర్ ఎక్స్‌పోర్ట్‌కార్పొరేషనువారు యీ పొక్కులను కొన్నారు.

'షర్మిలా టాగోర్' ప్రేమాయణం

శక్తిసామంతకు ఒక చిత్ర నిర్మాణానికి రేటెక్కలు పెక్కున అవుతుంది అన్న భయం లేదు. తన చిత్రం యూనివింగ్ ఫ్రీ పారిస్‌కు విశేషయానం చేస్తున్నాడు.

పారిస్‌లో చాలా దృశ్యాలు తీయనున్నాడు షర్మిలాటాగోర్ యీ చిత్రంలో నాయిక పేరు అతి గౌప్యంగా పుంచుతూ వున్నా యీ బెంగాలీఅందాలభామ ప్రఖ్యాత క్రికెట్ నవాబును పెళ్లాడుతుంది అనే వుకారు చాలా దూరం వెళా యి. లాంక్ షైర్‌లోవున్న పటౌడి నవాబుకు విలేకర్లు, ఆడిగారుకూడా. "లయ్యా, నువ్వు ఔరంగజేబుతార, హిందీనుండరి లాంటి భ్యాతిగాంచిన షర్మిలాను పెళ్లాడ మన్నావా? లేకగట్టిన పెళ్లిచేసుకుని దాచే స్తున్నావా? అని అడిగేశారు.అబ్బే అలాంటిదేంలే లేదు" అన్నాడు క్రికెట్ పటౌడి క్రికెట్ సూపర్‌స్టేగాని పెళ్లిలా భేసుకుంటాను. అసలు పెళ్లి సంగతే లేదు. అన్నాడు. షర్మిలాకు యీ సంగతి తెలుసో తెలియదోకాని ఆమె అభిప్రాయం బొంబాయి విలేకర్లు అడిగే అవకాశం అవకాశం దొరకలేదు.

జోహార్ కాశ్మీర్ సెన్సార్ చేతుల్లో

పోస్టనటుడు బి. యస్. జోషీ యిటీవల పూర్తి చేసిన చిత్రం "జోహార్ యిన్ కాశ్మీర్".

ప్రస్తుతం సెన్సార్ వారి చేతుల్లో వుంది. ఈ చిత్రానికి కల్యాణ్‌జీ ఆనందజీలు సంగీతం సమకూర్చారు. సోనియా సోన్జీ నాయకురాలు.

మన చిత్రాలు

ఉచితమ. ఉచితమ.

తెల్లమచ్చలు

మా ప్రఖ్యాతవహించిన 'డాగ్ సా ఫా' ప్రత్యేక నాథము తెల్లమచ్చలను సులభముగ పోగొట్టుటలో 1925 సం.నుండి ప్రఖ్యాతి వహించియున్నది. మూడులోజులు వాడినంతనే మచ్చలు తెలుపుదనం ఆ స్థైర్యకాన్తులోజల్లోనేపూర్తిగా బాగుచేయు శక్తిగలదు. ఉచితంగ ఒక స్యాంపిల్ మందుఇవ్వబడును.సమీపమందుగాని హోసాపకండి.

Bengal Ayurved Bhawan
P. O. Katri Sarai (Gaza)

కావలెను

P. W. D., మునిసిపాలిటీ, జిల్లాపరిషత్తు, సంచాయితీ, స్కూల్స్ & (పాఠశాలపార్టుమెంట్ లలోహెడ్‌రాక్లర్ & (డ్రాఫ్ట్స్‌మెన్‌గా పనిచేసినవి 1కి రు.160నుండి రు. 230వరకు జీతంసంపాదించుటకు శిక్షణ పొందే నిమిత్తము(ఆంధ్ర గవర్నమెంటు జరుపు పరీక్షలకు) P.U.C., S.S.L.C., H.S.C., మరియు VII పాఠశాల పరీక్షలల్లో స్కాలర్‌షిప్ పొందుటలో అయిన అభ్యర్థుల బ్రందిదరఖాస్తులుకోరబడుచున్నవి. ప్రాస్పెక్టస్ & అప్లికేషన్ ఫారంకుగాను రు. 1-50M.O. చేయవలెనుగవర్నమెంట్ స్కాలర్‌షిప్ మరియు హాస్టల్‌వసతులు గలవు. (Guarantee of appointment.) General mathematics విద్యార్థులుకూడా అర్హులు. 9వతరగతి కోర్సు. అప్లికేషనులు పంపుటకు కడపటి తేది 20—7—66. K. Nagabhushanam, B. E., Principal, S. C. Engineering College, Bellary. Reed. by Govt.

వీలునామా రిజిస్ట్రేషన్

ఇందువల్ల సకలమైనవారికి తెలియజేయుడమేమనగా, కర్నూలుజిల్లా, పత్తికొండ తాలూకా జొన్నగిరి గ్రామము, అచ్యుత సాంబయ్య భార్య వెంకమ్మ అను ఆమె భాయలాపడి ప్రాణసందేహము కలిగి తన మనమరాలు కర్నూలు జిల్లా, పత్తికొండ తాలూకా, గుత్తి యర్రగుడి గ్రామం, అన్న రామస్వామిభార్య పద్మావతమ్మ పేరట తనకుగల యావత్తు స్థిరాస్తులు తన తదనంతరం సర్వ హక్కులతో ఆమె అనుభవించులాగు 1965 వ సం. అక్టోబరునెల 5 అయిదవ తేదీన వ్రాయించి నట్టు కనబడు ఒక వీలునామాను (వీలుదారు) వీలు వ్రాసినపిమ్మట చనిపోయినదని చెప్పుటకు, సదరు పద్మావతమ్మ రిజిస్ట్రేషన్ నిమిత్తం 1966 వ సం. జూన్‌నెల 29 వ తేదీన ఈ ఆఫీసులో దాఖలు చేసినది. కనుక సదరు వీలు పుట్టుత్తి నిజపుత్తిని సరిచి 1908వ సం. రపు ఇండియన్ రిజిస్ట్రేషన్ అక్టు 41 వ సెక్షన్ 2 వ వచనము ననుసరించి విచారణ ఈ ఆఫీసులో 1966 వ సం. జూలై నెల 27 వ తేదీన పగలు 11 గంటలకు జరుగును. ఆక్షేపణగలవారు ఆ రోజుగాని, ముందుగానే తమ ఆక్షేపణలు తెలుపుతూ, అరోజున తమ సాక్షిసాధనములను హాజరు పరచవలయును. అటు తరువాత వచ్చే ఆక్షేపణలు అంగీకరింపబడవు.

సబ్ రిజిస్ట్రార్,
ప్యాపలి, 4—7—66.

చిత్రసమీక్ష

మెఫేర్ లేడీ

పైనోదం హాస్యం ఇవి చూడ తౌకబారు వ్యవహారా లెంతమాత్రం కావు. కొన్ని సినిమాలు వీటి భర్మనలా కాల్పుతుంటే! నిజంగా వినోదాత్మకమే న చిత్రతయాస్తే పదవక్షణ పరమాన్నాదులు భోంచేసినట్లుండాలని అంటారు. కించిత్ గర్వం ప్రేక్షకునితో "ఫలానీ చిత్రం"నీ చూశాను లాంటిది కలిగించగలిగే చిత్రాలు వేళ్లమీద క్కూడారావు. కాని నోబుల్ లారెయేట్ బెర్నార్డ్ షా రాసిన పిగ్మాలియన్ వినోదాత్మక నాటకాన్ని తెరమీద "మై ఫేర్ లేడీ"గా ఎక్కించాలనుకున్న నిర్మాత ధనాపేక్షతో మాత్రమే ఆ పని చేశాడు అంటే నమ్మశక్యం. కోట్ల కొలదీ 'రూపాయలు ఈ చిత్రంమీద గుమ్మరించిన నిర్మాతకు దీనికి దరిమిలా లభ్యమైన 8 అకాడమీ అవార్డులూ వితే తే పరి కొన్ని పాండాలనే 'సెంటిమెంట్' పుండి పుంటుంది. 'హోహో' అనిపించుకోవాలని పుండిపుం పుంటుంది..

ఏళ్ల తరబడి రంగస్థలంమీద ఇంగ్లండ్ అమెరికాలను సంతోషపెట్టిన ఈ నాటకాన్ని 170 నిముషాలు తెరమీద ఒక మధురాతి మధుర దృశ్య కావ్యంగా మలచిన నిర్మాత దర్శకుడు ఎంత ప్రశంస అందాలో అంతకు రెట్టింపైనా నటీనటులకుదాలి. ఉన్నచోట్ల 70 ఎమ్. ఎమ్. రోపు, లేనిచోట్ల సినిమాస్కోప్‌రోపు (విజయవాడ లీలామహల్) ప్రదర్శింపబడుతున్న ఈ అద్భుతమైన 'ప్రేమా' కథను తెరమీద జరిగిన తీరులో చెప్పడానికి జాగా చాలదు కాని క్లుప్తంగా చాలా టూకీగా రాస్తాను.

ఇంగ్లీషువాళ్ళఇంగ్లీషుమనుషులాగేమాట్లాడాలి అంటూ ఉచ్చారణకణం కట్టుకున్న ఉచ్చారణ మీద, భాషమీద అథారిటీ అయిన ప్రొఫెసర్ హిగిన్స్‌కు అసలు పువ్వులాంటి అందకత్తె ఎలిజాడూలిటిల్ అనే పూలఅమ్మకునే అమ్మాయిమీద విపరీతమైనకోపం వచ్చేస్తుంది. 'యాసగా మాట్లాడితే నాకిక కోసే సినాకోస్తా నంటున్నట్లు చూచిన భాషోత్త హిగిన్స్‌కు—"నా పూల బేరాలు అడ్డుపడ్డే కుదుస్తున్న వాగలోచికి విసిరి పారేస్తాను అన్నట్లు చూస్తుంది ఎలిజా. కాని ఎలిజా క్కూడా హిగిన్స్ అన్నట్లు తన ఉచ్చారణ బాష బాగుపడితే పూల అంగడిలో ఉద్యోగం వస్తుం దనే ఆశ కలుగుతుంది.

హిగిన్సుకూ ఆలు సేస్తం భాషాభిలాషీఅయిన కర్నల్ పికరింగ్‌కు మధ్యా ఎలిజాడూ లిటిల్ ఒక ఆశ్చర్యార్థకమై నిలుస్తుంది. ప్రొఫెసర్ హిగిన్స్ ఎలిజాను అభిజాత్యాంగనల తలదన్నే నాగరికమణిగా రూపొందించే యత్నంలో—శిల్పి 'ఇకి—సుత్తి' వాడి, పాలరాయిని దులచినంత—నిర్దాక్షిణ్యంగా కూడా ప్రవర్తిస్తాడు. కాని ఎలిజాడూ లిటిల్, మిస్ ఎలిజాడూలిటిల్ అయ్యేవరకి హిగ్గిన్స్ 'ఇయామేనాల్డ పరీమాన్' అనుకున్నవాడల్లా—తాను మలో ప్రపంచంలో ప్రేమలో పడ్డాడని తెల్సుకుంటాడు. "ఎంబాసీబాల్"రో 'ఎలిజా'ను అంతా 'ఫార్మింగ్' అంటూ మార్చిపోయాయంటే, నిజంగా రాజకుమారుడే ఆమెలో వృత్యం చేస్తాడంటే—హిగ్గిన్స్, పిక్కరింగ్ లిద్దరూ ఫరవాలేదైపోయి "యూడిడ్ ఇట్" (నువ్వు సాధించావ్) అంటూ అభినందించు కుంటారు సంతులేస్తారు. కాని ఎలిజాడూలిటిల్ మాత్రం తనో పెంపుడు పిల్లకూనో, ముద్దుగా చేసుకున్న ఆటబొమ్మనా పోయానా అనుకుంటుంది.

"నా ఏమ్మువు లేవో నాకు పారేయ పోరా పంటుంది.". పారిపోతుంది. ఆడతల ఆ అమ్మాయిల కోసం ద్వారి పాలకుడై కళ్ళు కాయలు కాచేలా ఫ్రేడ్డీ అనే యువకు డుంటాడు. అతనామె వెంట పడితే అన్ని ఉచ్చారణలు అన్ని అర్థాలు సరిగ్గా తెలిసిన "కొత్త ఎలిజాడూ లిటిల్" "నీదయ్యా ప్రేమంటే కోతలు కొయ్యమ" మాపేయు పంటూబొమ్మలుకిదుతుంది. పాత(ప్రపంచమైన కోపెంట్ గార్డెన్‌కు పోతుంది "పూలమ్మి ఎలిజా"ను అంతా మరిచిపోయారు "అమ్మగారూ పూలు కొంటారా ?" అన్న ప్రశ్న లతో అమెకు ప్రొఫెసర్ హిగ్గిన్స్ తనకు ఎంత 'ఋణ' చేశాడో అర్థమై పోతుంది. కాని పాపం ఆ ప్రొఫెసర్ ఆ పాటికి ఎలిజా కోసం అంతా గాలించేస్తున్నాడు. ఆడపిల్లలా వెక్కిళ్ళపోతూ పెగా "నైకాన్ట్ ఎవుసెస్ మీ హెర్ లైకేమాన్" అంటూ కర్నల్ పికరింగ్‌ను పోలీసులకు ఫోన్ చేయ వద్యూ అని గోలపెడుతుంటాడు.

ఎలిజా నేరుగా హిగ్గిన్స్ తల్లి దగ్గిరకే వెళ్తుంది. ఆవిడకూడా ఎలిజా పక్షమే వహిస్తుంది. హిగిన్స్ అక్కడకు వస్తాడు. "నేన్నీకు అన్నీ చేశాను. నేను లేనిదే నువ్వుండగలవా ?" అంటాడు. చిర్రెత్తిపోయి "నువ్వు లేందే వెన్నెలలేదా, వసంతం లేదా, పూలు లేవా, వెళ్లు ఫండా ? వాసలు కురవ్వా, పంటలు పండవా?ఇన్సీజిలగ్గా లేనిది(పిత్‌అవుట్ యూ) నేనేనా బ్రతికలేను పొమ్మంటుంది ఎలిజా ! (ఈ పాటకూ దీని చిత్రీకరణకూ—ఇక్కడ కళ్లలో రెక్సెహారిసన్ ప్రదర్శించిన "హృదయాని"కి "హట్సాఫ్" సరుపురాని భృత్యాలని)

కాని ఎలిజా ఎక్కడికి పోతుంది ?

ఎన్నెలడు పాటలున్నాయి కాని అందులో రెక్స్‌హారిసన్ మీద చిత్రీకరించిన "ఫైకాన్ట్ ఏ వుమన్ టుమారో లైకేమాన్" అన్నది "ఇతవుట్ యూ" అన్న ఆడ్రీ మీది పాట అ తర్వాత "షాడో" అని అంతకు క్రితం ఆడ్రీ మీద తీసినపాట చూసిన కొద్దీ చూడాలని, విన్న కొద్దీ వినాలని అనిపించేది.

"నువ్వు లేందే ఏంపనుందోయ్ భూమి తిరగడం మానేసిందా? "అని ఇంకెవర్నయినా అనుమన్నుగాని "రెక్స్ హారిసన్" ప్రొఫెసర్ హెన్రీహిగ్గిన్స్‌గాలేకపోతేమాత్రం 'మై ఫేయిర్ లేడీ' అనే అద్భుత దృశ్యకావ్యమే లేదు. పాపం రెక్స్ ప్రొఫెసర్ వేషం వేయడానికి ఎంత యోగ్యుడు కావాలి ? మైగా 'మై' దృష్టి అది. 'రెక్స్ హారిసన్' కాకపోతేనా అయన రాశాడు అన్నంత గొప్పగా పాత్రలో జీవించి తీశడు ! మెర్సీ మై క్లాక్స్ పోలి డెబ్బిరేనాల్డ్స్‌లాంటి వాళ్లయితేగాని 'ఎలిజా' పాత్ర తాలి భాగాలు వేయలేరేమో నన్ను నడిగేరు, కన్నని నుద్దాలమైన 'ఆడ్రీ'ని చూస్తే అనిపించినా—మిగ్గుడేహాంగా "వాల్ ఎండ్ ఫీనా" "రోమన్ హాలిడే"కన్న క్లిష్ట మైన ఈ పాత్రను హెపబర్న్ జీవించింది. అల్లరి దారిగా 'ఆడ్రీ' ఎలా వుంటుంది అనే నిదర్శనం "బ్రేక్‌ఫాస్ట్ ఎట్ టిఫ్ఫనీస్" చిత్రం చూసిన వారికి వుండదు. మై ఫేర్‌లేడీలో 'గుబుగు'అనేదినిబట్టి మనటికివంత లోంగి వుం టుందో బోధపడుతుంది మనకు. ఎలిజా తండ్రిగా స్టాన్లీ హాల్లోనే, హిగ్గిన్స్ వేస్తంగా కర్నల్ పికరింగ్‌గా, ఇల్రాఫెర్ మైక్‌ఫ్రైల్‌లు నటించి పోటీ రీతి నటించారు. సన్నివేశాలు, డైరెక్టర్ పేరు "జార్జి కుక్కోర్" జ్ఞాపకపరిచు కోవాలి. ఆంగ్ల చిత్ర అభిమానులు ఆంగ్ల భాషాప్రియులు జరులుకోలేని చూస్తే మరుపురాని చిత్రం మై ఫేర్ లేడీ !

—వీరాజీ

ఆడ్రీ హెప్బర్న్
"గుడీనఫ్‌ఫర్ యూ"

చందాదారులకు మనవి

మీరు పంపు మనీయార్డరు మాకు చేరుటకు వారము రోజులు పైన కావచ్చును కాన దయచేసి మీచందా గడువు తీరకముందే సొమ్ము మాకుఅందునట్లుపంపకోరుచున్నాము

ఉత్తరము వ్రాయునపుడును, చందా సొమ్ము పంపునపుడును చందా నెంబరును తప్పక తెలుపకోరెదము. చందా వివరములు ఈ క్రింద వివరించినాము.

దినపత్రిక

	విజంబుద్వారా రూ పై	పోస్టుద్వారా రూ పై
ఒక సంవత్సరం	38 00	46 00
ఆరు మాసాలు	19_00	23_00
మూడు మాసాలు	9 50	11 50
ఒక మాసం	3_25	3_85

ఆంధ్రసచిత్ర వార పత్రిక

ఒక సంవత్సరం	18_20	19_25
ఆరు మాసాలు	9 10	9_62
మూడు మాసాలు	4_55	4_80

గాంధీనగర్ విజయవాడ 3 } మేనేజర్. ఆంధ్రపత్రిక

టెండరు నోటీసు

మద్రాసునుండి ఆంధ్ర ప్రదేశ్‌లోని ముఖ్య పట్టణములన్నింటికి ఓ. కే వనిస్పతి, శుద్ధిచేసిన నూనె, పశువుల ఆహారము, సోపులు రవాణా చేయుటకై లారీ యజమానులనుండి సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

★

వివరములకు వ్రాయగోరడమైనది,

ది ఈస్ట్ ఏషియాట

అత్యవసర వస్తువుల ధరల అదుపు చర్యలు

ప్రభుత్వం రూపొందిస్తున్నదని కేంద్ర న్యాయశాఖామంత్రి పథక్ వివరణ

కురుడ్‌పాడ్, జులై 6—అత్యవసర వస్తువుల ధరలను ప్రమాణబద్ధం చేసేందుకు అవసరమైన చట్టం ప్రభుత్వం ప్రస్తుతం రూపొందిస్తున్నదని, కేంద్ర న్యాయ శాఖ మంత్రి శ్రీ బి. ఎన్. పథక్ నేడిక్కడ చెప్పారు.

ధరలను అదుపు చేయటానికి గైకొనబడిన చర్యలపై ప్రస్తుతం ఢిల్లీలో ఉన్నత స్థాయి చర్చలు జరుగుతున్నవని ఆయన అన్నారు.

భారత జాతీయ రక్షణ కార్మికుల సమ్యా ప్రాంతీయ సమావేశాన్ని ప్రారంభిస్తూ, ఈ విషయంలో ప్రభుత్వం పరిశ్రమలు, వర్తకులు, వర్తకులు సహకారం కోరిందని ఆయన అన్నారు.

ప్రయాణీకుల బస్సుపై అండవిరిగి పడి 18 మందికి గాయాలు

ముస్సూరి, జులై 6—గంగోత్రి వెడుతున్న ఒక బస్సుపై ఖట్వారీ సమీపంలో మట్టి పెళ్ళ విరిగి పడడంతో 18 మంది ప్రయాణీకులకు తీవ్రమైన గాయాలు తగిలాయి. గాయపడినవారిని ఉత్తర కాశీ ఆసుపత్రికి తరలించారు.

మట్టి పెళ్ళ క్రింద చిక్కుకొనిపోయిన 10—16 మంది ప్రయాణీకులను రక్షించడానికి పోలీసులు కృషి చేస్తున్నారు.

అక్రమంగా నీరు వాడుకొన్న రైతులపై అపరాధ సుంకం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 6—అక్రమంగా నీరు వాడుకొన్నారనే కారణాన రైతులు సాగు చేసిన భూమిపై అపరాధ సుంకం ఈ ఏడాది వసూలు చేయరాదని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి. లక్ష్మారెడ్డి, కిసాన్ కాంగ్రెస్ సమావేశకర్త శ్రీ సి. బాలరెడ్డి ఇచేట ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి ఒక విజ్ఞప్తి సమర్పించారు.

కడప—కర్నూలు కాలువ, తుంగభద్ర ప్రధాన ఈ సంవత్సరం వసూలు చేయబడటం లేదన్నందుకు కృతజ్ఞత తెలిపారు. కృష్ణా గోదావరి డెల్టాలు, మన్నేరు ఇరు ప్రాంతాలలో ఈ అపరాధ సుంకం వసూలు చేయరాదన్నారు. శ్రీకాకుళం జిల్లాలో పూర్వ కలెక్టరు మిల్లరులతో చేసుకున్న ఒప్పందాన్ని అమలు చేయాలనీ, ఆహార సంస్థ వ్యవహారాలు తృప్తికరంగా లేవనీ శ్రీ లక్ష్మారెడ్డి అన్నారు. శ్రీకాకుళం జిల్లా పరిస్థితులు పరిశీలించటానికి ఇద్దరు రాష్ట్ర కాంగ్రెసు ప్రతినిధులను పంపిస్తున్నామన్నారు.

భారత్‌పై అయూబ్ వ్యతిరేక వైఖరి

త్వరలో వెల్లడయ్యే సూచన: పాశ్చాత్య దౌత్యవర్గాల భావం

న్యూఢిల్లీ, జులై 6:

పాకిస్తాన్ విదేశాంగ మంత్రి భుట్టో నిష్క్రమణ జరిగింది. కాని అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ వైఖరి భారత్ పట్ల ముందు పటేకిన్న కఠినంగా వుంటుందనే అనుకోడానికి అవకాశాలెక్కువ వున్నాయని పాశ్చాత్య దౌత్యవర్గాల అంచనా.

వీరి యీ అంచనాకు ఆధారం రావల్పిండి నుంచి అందుతున్న నిపుణుల అభిప్రాయాలే. జుల్ఫికర్ అలీ భుట్టోను విదేశాంగశాఖనుంచి పంపివేయడానికి కారణం, తనకు అతను గట్టి ప్రత్యర్థి కాగలడనే భయం అయూబ్‌ఖాన్‌లో ప్రవేశించడమేనని వారు భావిస్తున్నారు.

భుట్టో రాసురాను యువతరాలలో బాగా పేరుప్రఖ్యాతులు సంపాదించుకున్నవాడు. అంతే గాక పారశాఖలలో అతని పలుకుబడి చాలా యెక్కువ. శ్రీ అయూబ్‌ఖాన్ లుది గుర్తించకపోలేదు.

పోతే శ్రీ అయూబ్‌ఖాన్ త్వరలోనే తిరిగి దవుత్యస్థాయిలో భారత్‌పై ఆరోపణలకు దిగనున్నట్లు భావింపబడుతున్నది. "భారత దేశం కాశ్మీర్‌పై చర్చలకు దిగిరాకపోడంద్వారా మండలి తీర్మానాన్ని ఉల్లంఘిస్తున్నదనే" వాదంతో అయూబ్‌ఖాన్ తిరిగి రంగంలోనికి దిగాలని చూస్తున్నట్లు తెలియవచ్చింది.

పాస్కా, వాషింగ్‌టన్, లండన్‌లకు పాకిస్తాన్ భారత్‌ను "కాశ్మీర్ విషయంలో దారికి తేవాలి అంటే ఆ 'సమస్య'ను మండలిలోగాని లేదా సర్వసభ్య సమావేశంలోగాని తేవాలని" పలుమార్లు విదరించజూసింది.

అంటే మండలిలో యీ విషయం ప్రస్తావన తెచ్చేటందుకు అగ్రరాజ్యాలలో అభిప్రాయ భేదాలున్నాయని తోస్తున్నది.

———:o:———

తిరువనంతపురం, జులై 6—రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, జులై 26 వ తేదీన ఇక్కడకు రానున్నారు.

ఏజంట్లు కావలయును

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్రపత్రిక, చిత్ర వారపత్రిక, భారతాలను వారిస్తంతా బాధ్యతపై పంపిణీ కొనుగోలు చేయుటకు ఏజంట్లు కావలెను

చీరాలజాం	—	గుంటూరు
దాచకొండ	—	నెల్లూరు
మాడుగుల	—	విశాఖపట్నం

మేనేజరు. ఆంధ్రపత్రిక.

వి. ఆర్. కాలేజ్ & హైస్కూల్ కమిటీ, నెల్లూరు.

పై వి. ఆర్. కాలేజీ మరియు హైస్కూలు పూర్వవిద్యార్థులయొక్క ప్రస్తుతపు వోటర్ల పట్టికను కాలేజీ నోటీసు బోర్డునందు 5—7—1966 తేదీన ప్రకటించబడినది. రిజిస్టరైన వోటర్లయొక్క ఆధ్రము పూర్వుదల వివరములున్ను, మరణించినవారి వివరములున్ను 25—7—1966తేది సాయంత్రం 5—00 గంటల వరకు రిజిస్టర్డు వోటర్లలో యెవరైననూ వ్రాతమూలకముగా లిఖిత యెడల ప్రిన్సిపాల్‌వారిచే అందుకొనబడును.

నెల్లూరు, 2-7-66 } ఎమ్ ఏ శేషారెడ్డి, సెక్రటరీ & కరస్పాండెంట్

విద్యా విషయము

శ్రీ బి. ఆర్. అంబేద్కర్ మెమోరియల్ కాలేజి ఇండస్ట్రియల్ ట్రైనింగ్ స్కూలు గణపవరం, తాడేపల్లిగూడెంతాలూకా, ప.గో. జిల్లా (ఈస్కూలు సాంకేతిక విద్యాడైరెక్టరువారిచే రికగ్నయిజు కాబడినది) కోర్సు వివరములు: (1) టీచింగు అండ్ అగ్రికల్చర్ 2 సం. (2) పైలటింగు అండ్ ఎంబ్రాయిడరీ 2సం. (3) కార్పంటరీ అండ్ కేబినెట్ మేకింగు 3సం. (4) షీట్‌మెటల్ & అగ్రికల్చర్ ఇంప్లిమెంట్సు 2 సం. విద్యార్థులు: 5 వ తరగతి పైబడి S.S.L.C వరకు చదివియుండవలెను. టీచింగు అండ్ అగ్రికల్చర్ కోర్సునందు ప్రవేశము కోరువారు 8 వ తరగతి పాస్ అయివుండవలెను. ప్రవేశముకోరు బాలబాలికలకు చేరువేరు పురిత భోజనసదుపాయచుకలదు. తి.20—7—66 వ తేదీ వరకు ప్రవేశము యివ్వబడును. ఇందు ప్రవేశము కోరువారు పూర్తి వివరములకు 50 పైసలు స్టాంపుతో 9"X4' కవరుపై విపరముగా చిరునామాలు వ్రాసి పంపిన వోదరఖాస్తు పారములు, నిబంధనలు పంపించబడును.

వే నేజరు అండ్ కరస్పాండెంట్

ఏటా ఏడు కోట్ల రూపాయలు అస్సాం వరదలపాలు:

ఈ ఏడుకూడా విపరీత నష్టం

కలకత్తా, జులై 6:

అస్సాంలో సంభవించే తీవ్ర తరమైన వరదలు మూలకంగా 1950 నుంచి యింత వరకు గడచిన 15 సంవత్సరాలలోను కలిగిన నష్టం రూపాయిలలో 85 కోట్లులని అంచనా వేయబడింది.

సాధారణంగా 5 కోట్ల రూపాయల వంతున యీ వరదల కారణంగా నష్టం సంభవించింది. కాని 1960—65 మధ్య కాలంలో సంభవించిన నష్టం ఏటా 7 కోట్ల రూపాయల వంతున లెక్కతేలింది.

గౌహతినుంచి బెంగుళూరువెళ్తూ, ఇక్కడ ఆగిన శ్రీ త్రిపాఠీ పై విషయాలు చెప్పారు. పోతే యీ ఏడాది నష్టం ఎంత అయ్యేదీ యింకా అంతపా చేయాలి.

కనీసం రాష్ట్రంలో మొత్తం పండే పంటలో పదోవంతైనా నాశనమైపోయుంటుంది అని శ్రీ త్రిపాఠీ అన్నారు.

అస్సాంలో వరదల ఉధృతం

మరికొన్ని గ్రామాల ముంపు

షిల్లాంగ్, జులై 6: అస్సాంలో కచార్, ఉత్తర కామరూప్ ప్రాంతాల వరదల భీభత్సం మరింత విజృంభించింది. వరదలలో పొంగు ఎక్కువై మరికొన్ని ప్రాంతాలు ముంపుకు గురియైనాయి. సిల్చార్‌కు విమానయానాలకు యింకా అవకాశాలు కలగలేదు.

ముఖ్యమంత్రి శ్రీ చాలిహా హెలికాప్టర్‌లో కచార్ పర్యటనకు బయలుదేరారు.

కరీంగంజ్‌నగరం కూడా చాలాభాగం మునిగి పోయి వున్నది. ప్రజలకు, పశువులకు సురక్షిత ప్రాంతాలలోని స్కూళ్లలో ఆశ్రయం కల్పించారు.

పరి ముప్పైగు పంటలకు తీవ్రనష్టం కలిగిందేతీరులో కామరూప్ జిల్లాలో బ్రహ్మపుత్ర విపరీతంగా పొంగుతున్నదని వార్తలు యిక్కడకు చేరుతున్నాయి.

అస్సాంలో యింతవరకు 15.14 లక్షల రూపాయలు వరదబాధితుల నివారణార్థం రాష్ట్రప్రభుత్వం మంజూరు చేసింది.







Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press Gandhi Nagar, Vijayawada-3. Editor S. Sambhu Prasad, Phone: Vijayawada 2667. 660.